# ప్రజాశక్తి

మంగళవారం 30 మే 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

తుళ్లూరు మండలం నిడమర్రు గ్రామంలో వేసిన లేఅవుట్ల వద్దకు లబ్ధిదారులను తరలించేందుకు ఏర్పాటు చేసిన వాహనాలను జెండా ఊపి ప్రారంభిస్తున్న కలెక్టర్ ఎస్.డిల్లీరావు, ఎంఎల్ఎ విష్ణు, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజా రెడ్డి తదితరులు

# దశలవారీగా అమరావతిలో ఇళ్ల పట్టాలు

- కలెక్టర్ ఎస్.డిల్లీరావు
- రాజధాని లేఅవుట్లను లబ్ధిదారులకు పట్టాల పంపిణీ

**ప్రజాశక్తి - విజయవాడ :** సీఆర్‌డీఏ పరిధిలోని అమరావతి ప్రాంతంలో పేదలకు కేటాయించిన భూములను స్వయంగా లబ్ధిదారులకు చూపించి క్షేత్రస్థాయిలోనే ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. అమరావతిలోని ఆర్ 5 జోన్లో ఇళ్ల స్థలాలు మంజూరైన లబ్ధిదారులకు క్షేత్రస్థాయిలో పట్టాలను అందుకునేందుకు బయలు దేరిన లబ్ధిదారుల వాహనాలను సోమవారం కలెక్టర్ డిల్లీరావు, శాసనసభ్యులు మల్లాది విష్ణువర్ధన్, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు నగరంలోని బిఆర్‌టిఎస్ రోడ్డు వద్ద జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఆర్ 5 జోన్లోని సుమారు 737 ఎకరాల్లో వేసిన 14 లేఅవుట్లలో ఎన్‌టిఆర్ జిల్లాకు చెందిన 27,031 మందికి లబ్ధిదారులకు పట్టాలు మంజూరు చేసినట్లు చెప్పారు. వీరిలో సెంట్రల్ నియోజకవర్గానికి చెందిన 2,924 మంది లబ్ధిదారులను 100 బస్సుల్లో తుళ్లూరు మండలం నిడమర్రు గ్రామంలో 86 ప్లాట్లలో కేటాయించిన ఇళ్ల స్థలాలకు సంబంధించిన భూమిని వారం రోజుల్లో దశలవారీగా క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు చూపి అదే (మిగతా 6లో)

మచిలీపట్నంలోని కలెక్టరేట్ వద్ద జరిగిన రాయబారం కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ కార్మికులు, కార్యక్రమంలో మాట్లాడుతున్న సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు (అంతర్‌చిత్రంలో)

# 'ఉపాధి' రద్దుకు కేంద్రం కుట్ర : బి.వి.రాఘవులు

వార్త మెయిన్‌లో

# ఎసిబి వలలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్

పట్టుబడిన సూపర్‌వైజర్ పద్మావతి

**ప్రజాశక్తి - అవనిగడ్డ :** ఎసిబి వలలో మోపిదేవి ఐసిడిఎస్ సూపర్‌వైజర్ గొరిపర్తి పద్మావతి చిక్కుకున్నారు. లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. మోపిదేవి మండలం పెదకళ్ళేపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం-2 హెల్పర్ పరిసే లావణ్య వద్ద నుండి రూ.10 వేలు లంచం తీసుకుంటుండగా, అవినీతి నిరోధక శాఖ అధికారులు వల పన్ని పట్టుకున్నారు. ఎసిబి డిఎస్‌పి బి.శ్రీనివాస్ కథనం ప్రకారం.. అంగన్వాడి సెంటర్ హెల్పర్ లావణ్య గత ఏడాది విధుల్లో చేరారు. తనకు రిమార్కులు లేకుండా సర్టిఫికెట్ ఇవ్వాల్సిందిగా మోపిదేవి సూపర్‌వైజర్ పద్మావతిని కోరారు. అయితే ఆమె రూ.10 వేలు లంచం డిమాండ్ చేశారు. దీంతో లావణ్య ఎసిబి అధికారులను ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో డిఎస్‌పి శ్రీని వాస్, సిఐలు హెచ్‌పి కపానందం, ఎవి.శివకుమార్, ఎం.శ్రీనివాస్, ఎస్ఐలు నసీరుల్లా, మణికంఠతో పాటు 12 మంది సిబ్బంది అవనిగడ్డ ఐసిడిఎస్ కార్యాలయంపై దాడి చేశారు. లావణ్య వద్ద నుండి పద్మావతి రూ.10 వేలు లంచం తీసుకుంటుండగా నేరుగా పట్టుకున్నారు. ఈ సంఘటనతో దివిసీమలోని ప్రభుత్వ కార్యాలయాల అధికారులు, ఉద్యోగులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.

రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న జర్నలిస్టులు

# గళమెత్తిన జర్నలిస్టులు

**ప్రజాశక్తి - విజయవాడ :** జర్నలిస్టుల డిమాండ్స్ డే సోమవారం విజయవంతంగా జరిగింది. తమ సమస్యలపై జర్నలిస్టులు ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో నిరసనలు తెలిపి అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్), ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (ఎపిబిజెఎ) ఆధ్వర్యాన విజయవాడ, మచిలీపట్నం, నందిగామల్లో జర్నలిస్టులు ఆందోళన నిర్వహించారు. విజయవాడలోని ఆర్‌టిసి బస్టాండ్ కాంప్లెక్స్ సముదాయంలోని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయం వద్ద జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేశారు. ప్లకార్డులు, బ్యానర్‌ను చేతబట్టి జర్నలిస్టుల డిమాండ్లను పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎపిడబ్ల్యుజెఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.ఆంజనేయులు, ఎస్.వెంకట్రావు మాట్లాడారు. అనంతరం రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ టి.విజయకుమార్ రెడ్డికి జర్నలిస్టుల సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. అనంతరం విజయవాడలోని కలెక్టరేట్లో ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావుకు వినతిపత్రం సమర్పించారు. అలాగే మచిలీపట్నంలోని కలెక్టరేట్‌లో (మిగతా 6లో)

# దుర్గాఘాట్లో మెరుగైన సౌకర్యాలు

## దుర్గగుడి పాలక మండలి నిర్ణయం

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** దుర్గాఘాట్‌లో స్నానాలాచరించే వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించాలని తీర్మానించినట్లు దుర్గగుడి పాలక మండలి చైర్మన్ కర్నాటి రాంబాబు తెలిపారు. దుర్గగుడి పాలక మండలి సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో చైర్మన్ రాంబాబు మాట్లాడుతూ పాలక మండలి చేసిన నిర్ణయాలను వెల్లడించారు. ప్రొవిజన్స్ స్టోరేజ్ కోసం కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలని, దుర్గాఘాట్ నుంచి గిరి ప్రదక్షణ మార్గంలో దేవస్థానం బస్సు నడపాలని, దేవస్థానంలో అమ్మవారి సేవ చేసుకునేవారికి ఉచిత ప్రసాదం అందించాలని, దర్శన సమయంలో వృద్ధులకు, వికలాంగులకు మరిన్ని వీల్ చైర్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.

కొండ దిగువున ఆర్జిత సేవ టిక్కెట్ల విక్రయాల కేంద్రాల ఏర్పాటుకు, గత పాలకుల సమయంలో ధనికుడైతేనే అమ్మవారి చెంతకు నేరుగా అవకాశం కల్పించేవారని, కాని జగన్ ప్రభుత్వంలో సామాన్య, మధ్య తరగతి ప్రజలకు కూడా నేరుగా అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతిరోజూ మూడు వేల నుంచి నాలుగు వేల మందికి, శని, ఆదివారాల్లో ఐదు వేల మందికి అన్నదానం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. రూ.500 టికెట్ ధర తగ్గింపుపై ప్రభుత్వంతో చర్చించి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

మీడియాతో మాట్లాడుతున్న చైర్మన్ రాంబాబు

# టిడిపి హయాంలోనే జగ్గయ్యపేట అభివృద్ధి

- మాజీ ఎంఎల్ఎ శ్రీరాంరాజగోపాల్

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట :** జగ్గయ్యపేట నియోజక వర్గంలో అభివృద్ధి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో మాత్రమే జరిగిందని టిడిపి నాయకులు శ్రీరాం రాజగోపాల్ అన్నారు. పట్టణంలో రాజగోపాల్ నివాసంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. సామినేని ఉదయభాను ఓటమి భయంతో అదుపుతప్పి మాట్లాడుతున్నారని, ఈ సందర్భంలో రాజగోపాల్ తాను చేసిన అభివృద్ధి గురించి మాట్లాడారు. ఎన్టీఆర్ అర్బన్ హౌసింగ్ స్కీం ద్వారా 103 కోట్లతో 3424 మందికి జిప్లస్ త్రీ ఇళ్ల నిర్మాణం 90 శాతం పూర్తి చేయటం జరిగిందని, అలాగే జగ్గయ్యపేట పట్టణముకు 19 కోట్లతో కృష్ణా జలాలు తీసుకురావడం, 3 కోట్లతోఇండోర్ స్టేడియం నిర్మాణం చేశామన్నారు. ప్రతి గ్రామంలో రోడ్లు, ఎల్ఈడి బల్బులు ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేశానని శ్రీరాం రాజగోపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి మైనెని రాధాకృష్ణ, కౌన్సిలర్ పేరం సైదేశ్వర రావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీరాంరాజగోపాల్

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**ప్రజాశక్తి -నందిగామ :** నందిగామ పట్టణ పరిధిలోని రెండో వార్డులో పారా కిరణ్ (41) ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని సోమవారం ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. నందిగామ పోలీసులు కేసు నమోదు చేసు దర్యాప్తు చేస్తున్నారు.

## వైసిపి వార్డు మెంబర్ భర్తపై దాడి

**ప్రజాశక్తి-మైలవరం :** తూము మూసివేత విషయంపై మాట్లాడదామని పిలిచి దాడి చేయడంతో ఇరువురికి గాయాలైన సంఘటన సోమవారం రాత్రి మైలవరంలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం పొందుగల రోడ్ లోని సుగాలి కాలనీ సమీపంలో రహదారి ఇరువైపులా వాడుకనీరు, వర్షపు నీరు,వెళ్లేందుకు తూము ఏర్పాటు చేశారు. అధికార పార్టీ కీ చెందిన జడ్పిటిసి తిరుపతిరావు ఆ తుమును నీళ్లు పోకుండా ఇటీవల తూమును మూసివేశారు. ఈ విషయంపై అధికార పార్టీకి చెందిన 16వ వార్డు మెంబర్ పద్మావతి, భర్త రాంబాబు రెడ్డి పలుమార్లు జడ్పిటిసి వాళ్ళతో మాట్లాడారు. సమస్య సర్దు మనక పోవడంతో వివాదానికి దారి తీసింది, ఈ నేపథ్యంలో అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే పి ఏ నారాయణ,వైసిపి టౌన్, మండల, అధ్యక్షులతోపాటు, ఏఎంసి చైర్మన్,సర్పంచ్, తదితరులు ఇరువురిని స్థలం వద్దకు మాట్లాడదామని పిలిచారు. ఈ సందర్భంలో వార్డ్ మెంబర్ భర్త రాంబాబు రెడ్డి,కుమారుడు గణేష్ కుమార్ రెడ్డిలు నాయకులు వద్దకు వెళ్లారు. అక్కడ జడ్పిటిసి తిరుపతిరావు,సోదరులైన కేశవరావు, స్వామి,మరో ఐదు ఆరుగురు రాళ్లు, ఇనుప చువ్వలతో దాడి చేయగా రాంబాబు రెడ్డికి తలకు తీవ్ర గాయం అవ్వగా,ఆయన కుమారుడికి మెడ వద్ద గాయమైనది. ఇరువురిని మైలవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్సై హరిప్రసాద్ క్షతగాత్రు నుంచి వివరాలు సేకరించారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం వెళితే తన భర్త, కుమారుడిపై దాడి చేయడం ఏమిటని అధికార పార్టీకి చెందిన వార్డ్ మెంబర్ పద్మావతి వాపోయింది. ఈ రాజకీయాలు మాకొద్దు అంటూ ఆసుపత్రి వద్ద కన్నీరు మున్నూరు అయింది.

## జగనన్న లేఅవుట్‌ను దున్నిన రైతు

**ప్రజాశక్తి-గంపలగూడెం :** పేదల నివాస స్థలానికి ఎంపిక చేసి సర్వం సిద్ధం చేసిన జగనన్న లేఅవుట్ ను అడ్డగోలుగా ట్రాక్టర్‌తో దున్నిన సంఘటన గంపలగూడెం మండలంలో జరిగింది. మండలంలోని దుందిరాలపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన ఒక లే అవుట్‌ను అమ్మిన రైతే అడ్డగోలుగా దున్నినట్లు స్థానికులు అంటున్నారు. గ్రామంలో నెర్ల వెంకటేశ్వరరావు అనే రైతు ఇంటి వెనుక భాగంలో తనకున్న దానిలో సర్వే నంబర్ 37/5 లో 80 సెంట్లను ఎకరా ఖరీదు18 లక్షల రూపాయల విలువతో స్థానిక నాయకులు, అధికారుల సమన్వయంతో కొనుగోలు చేశారు. అనంతరం ఆ భూమిని అభివృద్ధిలో భాగంగా రోడ్లు వేసి ప్లాట్లుగా విభజించి హద్దురాళ్ళు ఏర్పాటు చేశారు. అందులో అర్హులైన వారికి డి పట్టాలు అందజేశారు. గత మూడేళ్లగా పడి ఉంటున్న ఆ ప్లాట్లుగా విభజించబడిన హద్దురాళ్ళను పీకి సోమవారం దున్నడంతో గ్రామస్తులు అవాక్కయ్యారు. ఈ విషయమై స్థానిక తహసీల్దార్ జి బాలకృష్ణరెడ్డిని వివరణ కోరగా ఎవరైతే ఆక్రమించేందుకు ప్రయత్నించారో, సదరు వ్యక్తిపై క్రిమినల్ కేసు నమోదు చేస్తామని, ఇప్పటికే విఆర్ఓ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## ట్రాఫిక్ ఎడిసిపిగా ప్రసాద్ బాధ్యతల స్వీకారం

**ప్రజాశక్తి-విజయవాడ :** ఎన్‌టిఆర్ జిల్లా కమిషనరేట్‌లో ట్రాఫిక్ ఎడిసిపిగా డి ప్రసాద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనతరం మర్యాదపూర్వకంగా నగర పోలీసు కమిషనర్ కాంతిరాణాటాటాను కలిసి ఎడిసిపి పుష్పగుచ్ఛం అందజేశారు. రాష్ట్రంలో అడిషనల్ ఎస్‌పిల సాధారణ బదిలీల్లో భాగంగా కర్నూల్ జిల్లా అడిషనల్ ఎస్‌పి (అడ్మిన్)గా బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రసాద్ ఎన్‌టి ఆర్ జిల్లా ట్రాఫిక్ ఎడిసిపిగా బదిలీ అయ్యారు. ట్రాఫిక్ ఎడిసిపి కార్యాలయంలో ప్రసాద్ బాధ్యతలను స్వీకరించారు.

సిపికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎడిసిపి ప్రసాద్

## వేసవి విజ్ఞాన శిక్షణా శిబిరం

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట :** కృష్ణాజిల్లా గ్రంధాలయ సంస్థ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట గ్రేడ్ 1 శాఖా గ్రంధాలయం నందు 22వ రోజు సోమవారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12. గంటల వరకు వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం నిర్వహించారు. మొదటగా విద్యార్థులచే దేశ నాయకుల పుస్తకాలు చదివించారు. తదుపరి విద్యార్థులకు కూచిపూడి టీచర్ భారతీ దేవి కూచిపూడి నృత్యం నేర్పించారు. అనంతరం ఇంగ్లీష్ ఉపాధ్యా యులు వినోద్ కుమార్ హ్యాండ్ రైటింగ్ లో సెంచరీ గోతిక్ నేర్పించారు. ఈకార్య క్రమంలో గ్రంథపాలకురాలు శ్రీమతి ఆలేటి ప్రభ, గ్రంథాలయ సిబ్బంది శ్యామల, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి మేనిఫెస్టోతో ప్రజలకు ఎంతోమేలు : రావి

**గుడివాడ :** పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన మేనిఫెస్టోతో ప్రజలకు ఎంతో మేలు జరగనుందని టిడిపి గుడివాడ నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు చెప్పారు. స్థానిక టిడిపి కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో బూతుల మంత్రిగా పేరుగాంచిన కొడాలి నాని ప్రజల చెవిలో మళ్లీ పూలు పెట్టేందుకు పకోడి మాటలతో ప్రజలను అకర్షించాలని ప్రయత్నిస్తు న్నాడన్నారు. ఎన్‌టిఆర్‌కు వెన్నుపోటు పొడించిన వ్యక్తి చంద్రబాబు అంటున్న కొడాలి నానికి టిడిపి తరఫున పోటీ చేసే సమయంలో ఇవి గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు. 2024 ఎన్నికలకు సంబంధించి చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టోలో అనేక అద్భుత అంశాలు ఉన్నాయన్నారు. 18 నుంచి 59 ఏళ్ళ మహిళలకు నెలకు రూ. 1,500 నగదు, ఉచితంగా 3 గ్యాసు సిలిండర్లు, తల్లికి వందనంలో ప్రతి విద్యార్థికి రూ.15వేలు, రైతన్నకు రూ.20వేలు, యువగళం నిధి కింద ప్రతి నిరుద్యోగికి నెలకు రూ. 3వేల భతిని అందజేస్తామని చంద్రబాబు ప్రకటించారన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సంబంధించి పిల్లల నిబంధనను రద్దు చేస్తామని చంద్రబాబు ప్రకటించారన్నారు. బీసీలపై జరుగుతున్న దాడులను దష్టిలో పెట్టుకొని బీసీల రక్షణ చట్టాన్ని, ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణ, రూరల్ మండలల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, సర్పంచ్ కాకర్ల సుభాస్‌చంద్రబోసు,(సురేష), మహిళ రాష్ట్ర కార్యదర్శి సాయిన పుష్పవతి, తెలుగుమహిళ పట్టణ అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి, నాయకులు శొంఠి రామకృష్ణ, అసిలేటి నిర్మాల, కొల్లి రమ్య, మాదల సునీత, జబీన్, కంచర్ల సుధకార్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న క్రైస్తవులు

## క్రైస్తవులపై దాడికి నిరసనగా ధర్నా

**ప్రజాశక్తి -తిరువూరు :** మణిపూర్‌లో క్రైస్తవ ప్రజలపై, చర్చి లపై జరుగుతున్న అఘాయిత్యాలను , దాడులను ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ క్రైస్త వ సమైక్య ఆధ్వర్యంలో సోమవారం తిరువూరుతహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. మధిర రోడ్డు ఆర్ సిఎం చర్చి నుండి తహశీల్దార్ కా ర్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. తిరువూరు పాస్టర్స్ అసోసియే షన్ అధ్యక్షులు పాస్టర్ పుష్పరాజ్ మా ట్లాడుతూ క్రైస్తవులపైన దాడులు జరు గుతుంటే అక్కడ ప్రభుత్వం పట్టించుకో కుండా దాడులు చేసే వారిని ప్రోత్స హించటం ప్రజాస్వామ్యానికి మచ్చుతు నకన్నారు. ప్రభుత్వం తక్షణమేస్పం దించి దాడులు నివారించిసం బంధిత వ్యక్తులను కఠినంగా శిక్షించాలని, క్రైస్త వుల ఆస్తులకు రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్ర మంలో ఫాదర్ విజయ్ కుమార్ తదిత రులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పూడికతీత పనులు

**ప్రజాశక్తి-చల్లపల్లి :** ప్రధాన డ్రైనేజీ పూడుకుపోయి దుర్వాసన వెధ జల్లడంతో దుకాణాలు దారులు, ప్రయాణికుల సైతం ఇబ్బంది పడే పరిస్థితి చల్లపల్లిలో ఉంది. సర్పంచ్ పైడి పాముల కృష్ణకుమారి చొరవతో శాని టరీ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ ప్రధాన డ్రెయినేజీ పూడికతీత పనులకు శ్రీకారం చుట్టారు. ఏళ్ల తరబడి పేరుకుపోయిన సిల్ట్‌ను మినీ ప్రొ క్లైన్ తో పూర్తి స్థాయిలో తొలగించి మురుగునీటి పారుదలను సులభ,తరం చేసే ప్రయత్నం చేయించారు. డ్రెయినేజీ పూడికతీత పనులతో తాత్కా లికంగా ఒకింత ఇబ్బంది కలిగినప్పటికి భవిష్య త్తులో ప్రయోజనకరంగా ఉంటుం దని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన డ్రెయినేజీ ప్రక్షాళన విష యంలో రాజీలేని పనితీరును ప్రదర్శిస్తున్న పంచాయతీ పాల కులను, శానిటరీ ఇన్స్పెక్టర్ సుధాకర్‌ను ప్రశంసించారు.

# పేదల ఇళ్ల స్థలాలపై అవహేళన తగదు : వైసిపి

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట :** పేదల సొంతింటి కలను సహకారం చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేనివిధంగా 30.75 లక్షలు ఇళ్ల పట్టాలను రాష్ట్ర వ్యాప్తంగా అందజేస్తున్నారని, దీనిని చూసి సహించని చంద్రబాబు అండ్ కో అడుగడుగునా ఆటంకాలు కల్పిస్తున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యువనాయకులు సామినేని వెంకటకష్ణ ప్రసాద్ బాబు అన్నారు. రాజధాని అమరావతిలో 50,000 లకు పైగా ఇళ్ల స్థలాలను రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేయగా దీనిపై ప్రతిపక్ష నేత చంద్రబాబు తనదైన శైలిలో పేదల ఇళ్ల స్థలాలను స్మశాన వాటికతో పోలుస్తూ వారిని అవహేళన చేస్తూ దారుణంగా అవమానించడాన్ని నిరసిస్తూ సోమవారం రాత్రి ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను స్వగహం నుండి సామినేని వెంకట కష్ణ ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మరియు ఆయన చేస్తున్న అభివద్ధిని చూసి ఓర్వలేక చంద్రబాబు ఆయన దుష్ట చతుష్టయం అడుగడుగున విషయం కక్కుతున్నాయి అన్నారు. రాజధానిలో ఒకేసారి 50వేలకు పైగా ఇళ్ల స్థలాలు పేదలకు అందిస్తుండడంతో రాజధాని ప్రాంతంలో ఉన్న ప్రజలంతా జగనన్నకు జేజేలు పలకడం చూసి వాళ్ల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అన్నారు.చంద్రబాబు రాష్ట్ర వ్యాప్తంగా అనేక చోట్ల ఇళ్ల స్థలాల పంపిణీనీ అడ్డుకునేందుకు కోర్టులో కేసులు వేస్తూ అడుగడుగునా ఆటంకం కలిగిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గూడు లేని నిరుపేదలకు సెంటు స్థలం కేటాయింపు పై చంద్రబాబు స్మశాన వాటికతో పోల్చడం ఆయన రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని ఆరోపించారు. సెంటు భూమిలేని నిరుపేదలకు ఆ సెంటు భూమి విలువ తెలుస్తుందని ఇదంతా పేద ప్రజలు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో చంద్రబాబుకు తగిన గుణపాఠం చెబుతారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ

కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్లు తుమ్మల ప్రభాకర్, హఫీజున్నిసా ఫిరోజ్ ఖాన్, పట్టణ యువజన విభాగం అధ్యక్షులు ఆవాల భవాని,కౌన్సిలర్లు వట్టెం మనోహర్, నూకల సాంబ, కాశీ కిషోర్, దువ్వల రామకష్ణ, పూసల పుల్లారావు, కాటగాని నరసింహారావు, డేవిడ్ రాజు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమానికి జగన్ ప్రభుత్వం ప్రాధాన్యత : సింహాద్రి

**ప్రజాశక్తి-అవనిగడ్డ**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో ప్రజల జీవితాల్లో పెను మార్పులు చోటుచేసుకున్నాయని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి

ర్యాలీలో పాల్గొన్న సింహాద్రి రమేష్

రమేష్ బాబు ప్రశంసించారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ఆధ్వర్యంలో సోమవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అవనిగడ్డలోని వైసిపి కార్యాలయం వద్ద ఎంపీపీ తుంగల సుమతి దేవి బైక్ ర్యాలీని ప్రారంభించారు. అవనిగడ్డ నుంచి చల్లపల్లి మండలం లక్ష్మీపురం వరకు 16 కిలోమీటర్ల మేర ర్యాలీ నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. అవనిగడ్డ వంతెన సెంటర్లో మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే రమేష్ బాబు, రైతు విభాగం జోనల్ ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదివారం రాజమండ్రిలో జరిగిన తెలుగుదేశం పార్టీ మహానాడులో ప్రజలకు చంద్రబాబు నాయుడు ట్రైలర్ సినిమా చూపించారన్నారు. చంద్రబాబు మాటలను ప్రజలు నమ్మబోరన్నారు. సినిమా వేరు జీవితాలు వేరని తెలిపారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి మేనిఫెస్టోలో పెట్టిన హామీలన్నీ 98 శాతం అమలు చేయడం ద్వారా చరిత్ర సృష్టించారన్నారు. నాలుగేళ్ల పాలనలో రెండేళ్లు కరోనా కష్టాలు వచ్చిన ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు చేయూత అందించారని వివరించారు. రాజమండ్రి సభలో టీజర్ అదిరింది సినిమా ముందుందని చెప్పడం అంటే గాలిలో మేడలు కట్టడమేనన్నారు. సినిమా బాగా చూడడం కోసం టీజర్ను రూపొందిస్తారని సినిమా అంటే కల్పితాలనీ, వాస్తవాలు ఉండబోవని చంద్రబాబు చెప్పేవన్నీ అలాంటివేనన్నారు. పేదల జీవితాలు మార్చేస్తాననీ, అద్భుతాలు సృష్టిస్తానని చంద్రబాబు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పేదల పట్ల చిత్తశుద్ధి ఉంటే 14 ఏళ్ల పాలనలో ఇన్ని సంక్షేమ పథకాలను ఎందుకు అందించడం లేదని రమేష్ బాబు ప్రశ్నించారు. నోటికొచ్చిన తాయిలాలను చెబుతూ మరోసారి ప్రజలను మోసం చేసేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో తిరిగి వైసిపి ప్రభుత్వం విజయఢంకా మోగించి అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యులు చింతలపూడి లక్ష్మీనారాయణ, యాదవ రెడ్డి సత్యనారాయణ, మోకా బుచ్చిబాబు, అవనిగడ్డ సర్పంచ్ గో రుముచ్చు ఉమా, వైసిపి నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, అవనిగడ్డ, నాగాయలంక, ఘంటసాల మండల పార్టీ కన్వీనర్లు రేపల్లె శ్రీనివాసరావు, భోగాది వెంకట శేషగిరిరావు, వేమూరి వెంకట్రావు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, వార్డు మెంబర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పూతబోయిన అయ్యప్ప స్వామి పుట్టినరోజు వేడుకలు

**ప్రజాశక్తి-అవనిగడ్డ**

లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పూత బోయిన అయ్యప్ప స్వామి పుట్టినరోజు వేడుకలు సోమవారం అవనిగడ్డలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాల వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అవనిగడ్డ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాస్ సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు

ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీచేస్తున్న సిఐ జి.శ్రీనివాస్

తెలిపారు. అనంతరం వైద్యశాలలోని బాలింతలకు బేబీ కేర్ కిట్లు, ఫ్రూట్స్ బ్రెడ్ ప్యాకెట్స్ అందజేశారు. ఆసుపత్రిలోని జనరల్ పేషెంట్స్కి 50 మందికి బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, వైద్యశాల సూపరింటెండెంట్ జయకుమార్లను శాలువాలతో లెజెండ్స్ సోషల్ సర్వీస్ టీం సభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అనిత, ప్రియాంక, గౌతమ్, సూర్య తేజ, లెజెండ్స్ సోషల్ సర్వీస్ టీం సభ్యులు బందే జై కిషోర్, బదే నాని, నూకల అశోక్ కుమార్, కోడూరు మండల రెడ్ క్రాస్ చైర్మన్ వేజెండ్ల శ్రీనివాసరావు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## కరాటేలో జంక్షన్ విద్యార్థుల ప్రతిభ

**హనుమాన్జంక్షన్ (గన్నవరం) :** ఈ నెల 26,27,28 తేదీల్లో విశాఖపట్నంలోని స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియంలో జరిగిన ఇండో నేపాల్ కరాటే ఓపెన్ ఛాంపియన్షిప్ పోటీల్లో కృష్ణాజిల్లా తరపున హనుమాన్ జంక్షన్ నుంచి టైగర్ పవర్ కిక్ బాక్సింగ్ అండ్ కరాటే స్కూల్ విద్యార్థులు 12 మంది పాల్గొన్నారు. వారిలో కటాస్లో జి.అజయ్(17) గోల్డ్ మెడల్, కట్టా మనోజ్ (9),

జి.సత్య తేజ్ (15), వి.వి.సతీష్ కుమార్, ఎం.హర్షిత(10) సిల్వర్ మెడల్, జె.మేఘన(8), సిహెచ్ తేజ(10), పి.శివ సాయి ఆశ్రిత్ (11), జి.గోపిక (12), తోటా అఖిల్ సాయి పవన్ (12), తోట రామ్ చరణ్(13), ఎన్.శ్యామ్ (19) బ్రాంజ్ మెడల్ గెలుపొందారు. కుమిటి విభాగంలో కట్టా మనోజ్ (9), జి.అజయ్(17) గోల్డ్ మెడల్, జి.సత్య తేజ్ (15), వి.వి.సతీష్ కుమార్ సిల్వర్ మెడల్, ఎన్.శ్యామ్ (19), బ్రాంజ్ మెడల్ కైవసం చేసుకున్నారని కోచ్ కట్టా సుధాకర్ తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు పంపితే టోర్నమెంట్లకు వెళ్లడం, గెలవడం సహజమేనని పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్కి మాత్రం శేరి నరసన్న పాలెం గ్రామంలోని దాతలు ప్రెసిడెంట్ అడపా అంజి బాబు, దేవుల బాబు, బాలరవి కిరణ్,వంశీ, సాంబులు మాస్టర్, కళ్యాణి, సిహెచ్.కొండా, వీరబాబు, ఇంద్ర ప్రసాద్, నరేష్, హయ్యద్, సాల్మన్ రాజు, రాము, రాజేష్, సత్యనా రాయణ భార్గవి తేజ, మాధవి సహకారంతో కమ్మిలి వివిఎస్ఎన్ మూర్తి దాదాపుగా 45 మంది పిల్లలకు తనతో ప్రత్యేక తర్ఫీదును ఏర్పాటుచేశారన్నారు. వారిలో 12 మంది ఎంపిక కాగా ఈ టోర్నమెంట్కి వెళ్లారన్నారు.

మజ్జిగ పంపిణీలో పాల్గొన్న సభ్యులు

## 50 రోజులకు చేరిన మజ్జిగ పంపిణీ

**ప్రజాశక్తి-చల్లపల్లి**

స్వచ్ఛ చల్లపల్లి కార్యకర్తలు, ఎస్ఆర్ వైవిఎస్ జూనియర్ కళాశాల పూర్వవిద్యార్థుల అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గంగులవారిపాలెం రోడ్డులో గస్తీ గది వద్ద నిర్వహిస్తున్న ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం సోమవారం 50వ రోజుకు చేరుకుంది. స్వచ్ఛ చల్లపల్లి సారథులు డాక్టర్ డిఆర్ కె.ప్రసాద్, డాక్టర్ పద్మావతిల ప్రోత్సాహంతో కొనసాగుతున్న ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, విశ్రాంత ప్రిన్సిపాల్ టి.సాంబశివరావు, డాక్టర్ మాలెంపాటి గోపాలకృష్ణయ్య, నడకుదురు లీలాబ్రహ్మేంద్ర తదితరులు మజ్జిగ పంపిణీని పర్యవేక్షిస్తున్నారు. స్వచ్ఛ కార్యకర్తలు దేసు మాధురి, భోగాది వాసుదేవరావు, రాయపాటి రాధాకృష్ణ, విజయరమ, శివకుమారి, సుభాషిణి, రాజ్యలక్ష్మి, ప్రేమానందం, విజయకృష్ణ, కొత్తపల్లి వెంకటేశ్వరరావు పూర్వవిద్యార్థులు పావులూరి శ్రీనివాసరావు, పాగోలు దుర్గాప్రసాద్, పేరం మధుసూదనరెడ్డి, ఎండివికే. జిలానీ, బళ్ళా మధుసూదనరావు, చేతన్, వాసిరెడ్డి రాకేష్, ఉరిమి మణికాంత్ తదితరులు మజ్జిగ పంపిణీలో పాల్గొని సేవలందిస్తున్నారు. సూపర్వైజర్ కస్తూరి శ్రీను, బీఎస్ఎన్ఎల్. నరసింహారావు ట్రస్ట్ సిబ్బంది సహకారం అందిస్తున్నారువేసవిలో దాహార్తిని తీర్చేలా మజ్జిగ పంపిణీ చేయటాన్ని అభినందిస్తూ పలువురు ప్రముఖులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి స్వచ్ఛ కార్యకర్తలు, పూర్వవిద్యార్థులకు తోడుగా తమవంతు తోడ్పాటును అందించారు. వీరిలో ప్రత్యేకించి డాక్టర్ గోపాళం శివన్నారాయణ, చల్లపల్లి ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, నాని మిత్రబృందం, డాక్టర్ మాలెంపాటి శారద, పాగోలు దుర్గాప్రసాద్(టీచర్)లు తమవంతు సహకారం అందచేశారు. వేమూరి లీలా మాణిక్యాలరావు పుట్టిన రోజు సందర్భంగా తల్లిదండ్రులు వేమూరి శ్రీనివాసరావు-శ్రీలక్ష్మి దంపతులు, ఉడత్తు విజయ్ కుమార్ (పుట్టిన రోజు) సందర్భంగా పారుపూడి పిచ్చమ్మ జ్ఞాపకార్థం కుమారుడు సురేష్ (కోడూరు)లు సహకారం అందించారు. సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, కార్యదర్శి పి.సుకుమార్ శిబిరాన్ని సందర్శించి మజ్జిగ పంపిణీ చేశారు.

## నాణ్యతగా నిర్మించాలి

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు**

మండలంలోని శేకల్వపూడి గ్రామంలో నిర్మాణం జరుగుతున్న ఆర్.బి.కె., సచివాలయ భవనాలను వైసిపి రాష్ట్ర

భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న దుక్కిపాటి శశిభూషణ్

అధికార ప్రతినిధి దుక్కిపాటి శశిభూషణ్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా శశి భూషణ్ మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలతో నిర్మాణాలు జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దారపు శ్రీనివాస్ , మండల తాసిల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తానా, ఏఈపిఆర్ ప్రద్యురాజ్ సచివాలయ సిబ్బంది మరియు శేరికల్వపూడి గ్రామ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనం

**చల్లపల్లి :** మండల పరిధిలోని లక్ష్మీపురం శివారు చింతలమడలో దశాబ్దాల క్రితం నిర్మించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకుంది. వంటశాల శిథిలమై కూలేందుకు సిద్ధంగా ఉంది.

ప్రభుత్వాధికారులు వేరే చోట పక్కా భవనం ఏర్పాటు చేసి పాఠశాలను కొనసాగిస్తున్నారు. పాత పాఠశాల గోడకు పగుళ్లు ఇచ్చి, పై కప్పు పాడైపోయి వర్షానికి లోపలికి నీరు రావటం వల్ల తాత్కాలికంగా తల దాచుకుంటున్న వృద్ధులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాల చుట్టూ గడ్డివాములు ఉండటంతో పాఠశాలలోకి అప్పుడప్పుడు పాములు వస్తున్నాయనీ, విషపురుగులు సంచరిస్తున్నాయని గ్రామస్తులు భయాందోళనలు వ్యక్తంచేస్తున్నారు.

విత్తనాలను అందజేస్తున్న జెడ్పీటీసీ లక్ష్మీనారాయణ తదితరులు

## సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ

**ప్రజాశక్తి-అవనిగడ్డ**

ఖరీఫ్ సాగుకు రైతులు సమాయాత్తమవుతుండడంతో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సబ్సిడీపై పచ్చి రొట్ట విత్తనాలు పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. సోమవారం జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేశారు. అవనిగడ్డ రైతు భరోసా కేంద్రం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పీటీసీతోటు పాటు ఏవో సౌరమ్మ, వైసిపి మండల కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు విత్తనాలను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ పిల్లి పెసర 10 కింటాలు జీలుగా నాలుగు, జనుము ఒక క్వింటాల్ విత్తనాలు వచ్చాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ గాజుల జయ గోపాల్, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి వినతి

**ప్రజాశక్తి -నందిగామ :** నందిగామ నియోజకవర్గంలో జర్నలిస్టులు సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని నందిగామ రెవిన్యూ డివిజనల్ అధికారి ఏ రవీంద్రరావు హామీ ఇచ్చారు. మే 29న జర్నలిస్టుల డిమాండ్స్ డేను పురస్కరించుకొని సోమవారం నందిగామ ఆర్డీవో ఏ రవీంద్రరావు కు ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నందిగా మీడియా మిత్రులు వినతిపత్రం అందజేశారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు ఆకుల వెంకటనారాయణ మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటే షన్లు ఇవ్వాలని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలివ్వాలని కోరారు. జర్నలిస్టులపై దాడుల నివారణకు హైపవర్ కమిటీని నియమించాలని, జర్నలిస్టులకు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘం నాయకులు శాఖమూరి మల్లికార్జునరావు ,గంట విజయ్ కుమార్ ,ఏచూరి శ్రీనివాసరావు, షాబాన్ పాషా మీరా తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవోకు వినతి పత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

## బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు

- కృష్ణా జిల్లా ఎస్‌పి పి.జాషువా

**ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ :** సమస్య ఏదైనా చట్ట పరిధిలో పూర్తిస్థాయి విచారణ జరిపి న్యాయమందిస్తామని జిల్లా ఎస్పీ పి జాషువా తెలిపారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలకు పరిష్కారం అందించడానికి కృష్ణాజిల్లా పోలీసులు ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. సమస్యలపై దిగులు చెందకుండా ధైర్యంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. స్పందన కార్యక్రమంలో సమస్యలతో వచ్చిన ప్రజల వద్ద నుండి స్వయంగా ఎస్పీ ఫిర్యాదులు స్వీకరించారు. ముఖాముఖి మాట్లాడి ఫిర్యాదును సానుకూలంగా విని, నిర్ణీత సమయంలో పరిష్కారం అందిస్తామని హామీ ఇచ్చారు.

**స్పందనలో ఫిర్యాదులివే.. :** కానూరు గ్రామానికి చెందిన తాంద్ర రాజేశ్వరి తనకు మూడేళ్ల క్రితం ృ క్రితం యనమల లక్ష్మీపతి వివాహమైందనీ, అప్పటి నుంచి తన భర్త, అత్తింటివారు అధిక కట్నం కోసం చిత్రహింసలకు గురి చేశారని ఫిర్యాదు చేసింది. బాధలు భరించలేక ఆమె తన పుట్టింటికి వచ్చింది. అయితే అప్పటి నుండి కాపురానికి తీసుకెళ్ళకుండా ఆమె అవసరం లేదనే సమాధానం చెప్తున్నాడని, న్యాయం చేయమని ఎస్పీ కోరింది. చల్లపల్లి మండలం కోమలానగరం గ్రామానికి చెందిన తోట మస్తానమ్మ అనే వద్ధ మహిళకు పెళ్ళి అయిన ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. అయితే వృద్ధాప్యంలో ఆమె పొలం, మాచవరంలోని తన స్థలం అనుభవిస్తూ తన అవసరాలు, ఆరోగ్యం కోసం ఎలాంటి సహాయం చేయట్లేదని ఫిర్యాదు చేసింది. తమ పొలాన్ని విడిపించి లేదా దానిపై వచ్చే ఆదాయం ఇప్పించాలని ఎస్పీని కోరింది. గుడ్లవల్లేరుకు చెందిన చిట్టూరి వెంకట శ్రీరామ కృష్ణారావు, వెంకట నాంచారమ్మ దంపతులకు ముగ్గురు కుమారులు సంతానం. అందులో ఇద్దరు కుమారులు అమెరికాలో ఉద్యోగం చేసుకుంటూ అక్కడే స్థిరపడ్డారు. పెద్ద కుమారుడైన చిట్టూరి నాగ సత్య శ్రీనివాసరావు తల్లిదండ్రులలో కలిసి ఉంటున్నాడు. ఉన్న స్థలాలను అమ్ముకుని తల్లిదండ్రులు రూ.1.16 కోట్లు డిపాజిట్లు చేసుకున్నారు. పెద్ద కుమారుడైన చిట్టూరి నాగ సత్య శ్రీనివాసరావు తెలియకుండా బీరువాలో ఉన్న డిపాజిట్లు, మాయ మాటలు చెప్పి తెలియకుండా సంతకాలు తీసుకుని అతని ఎకౌంటులోకి ట్రాన్స్ఫర్ చేసుకున్నాడని, అతనిపై చర్యలు తీసుకుని డబ్బులు ఇప్పించాల్సిందిగా ఎస్పీ ఫిర్యాదు చేశారు.

ప్రశంసాపత్రాలను అందజేస్తున్న దేవినేని, పక్కన కార్పొరేటర్లు

## రాష్ట్ర ప్రగతిలో వాలంటీర్ల పాత్ర కీలకం

- వందనం కార్యక్రమంలో దేవినేని అవినాష్

**ప్రజాశక్తి-విజయవాడ :** రాష్ట్ర ప్రగతిలో వార్డు వాలంటీర్ వ్యవస్థ ఎంతో కీలకమైనదని, అటువంటి వారిని అన్ని విధాలుగా ఆదరించాల్సిన అవసరం తమపై ఉందని వైసిపి తూర్పు నియోజకవర్గం ఇన్‌చార్జి దేవినేని అవినాష్ అన్నారు. వాలంటీర్లకు వందనం కార్యక్రమం కృష్ణలంక 20వ డివిజన్ కొడాలి పున్నయ్య వైద్యశాల ఆవరణలో సోమవారం జరిగింది. 20, 21, 22 డివిజన్లలో విధులు నిర్వహిస్తున్న వాలంటీర్లకు సిఎంచే విడుదల చేసిన పురస్కార పత్రాలను కార్పొరేటర్లతో కలిసి దేవినేని అవినాష్ అందజేసి, సన్మానించారు. ఈ సందర్భంగా దేవినేని మాట్లాడుతూ... తన నియోజకవర్గం పరిధిలో వైసిపి కార్యకర్తలు, వార్డు వాలంటీర్లు రెండు కళ్లులాంటి వారని అన్నారు. నియోజకవర్గం అభివృద్ధిలో, ప్రగతిలో వార్డు వాలంటీర్ల వ్యవస్థ ఎంతో కీలకమైందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యే విషయంలో వాలంటీర్ల వ్యవస్థ ఎంతో ముఖ్యమైందన్నారు. ఇటువంటి వారి సంక్షేమాన్ని తమ ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అడపాశేషు, పుప్పాల కుమారి, తాటిపర్తి కొండారెడ్డి, వార్డు వాలంటీర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు. ముందుగా దేవినేని అవి నాష్‌కు కార్పొరేటర్లు స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేశారు.

# వైసిపితోనే సుపరిపాలన సాధ్యం

- సెంట్రల్ ఎంఎల్‌ఎ మల్లాది విష్ణు
- బిఆర్‌టిఎస్ రోడ్డు నుంచి కండ్రిక వరకు వైసిపి భారీ బైక్ ర్యాలీ

**ప్రజాశక్తి-విజయవాడ :** రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తుందని సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. వైఎస్సార్ సీపీ అధికారం చేపట్టి నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం బీఆర్టీఎస్ రోడ్డులోని గాయత్రీ కన్వెన్షన్ సెంటర్ నుంచి కండ్రిక వరకు ఆ పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో జైజగన్ - జైజై జగన్ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమం, అభివద్ధి రెండింటినీ సమదృష్టితో తమ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. జన్మభూమి కమిటీలు వంటి అవినీతి వ్యవస్థలను కాకుండా.. వాలంటీర్ల వ్యవస్థతో ప్రజలకు పారదర్శకంగా పాలనను అందిస్తున్నట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి హామీలను అమలు చేయడంతో పాటుగా.. మేనిఫెస్టోలో పేర్కొనని మరెన్నో హామీలను అమలు చేశామన్నారు. అనంతరం కండ్రికలో డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి.. ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీ శైలజా రెడ్డి, కార్పొరేటర్లు శర్వాణి మూర్తి, బాలి గోవింద్, కొంగితల లక్ష్మీపతి, యరగొర్ల తిరుపతమ్మ, కుక్కల అనిత పాల్గొన్నారు.

# సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమలకు చేయూత : కలెక్టర్

**ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) :** ప్రధానమంత్రి - సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ (పీఎం-ఎఫ్ఎంఈ), ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రోసెసింగ్ సొసైటీ (ఎపీఎఫ్ పీఎస్) పథకం కింద సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమలకు రాష్ట్ర ప్రభుత్వం చేయూత నిస్తోందని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు పేర్కొన్నారు. సోమవారం ఆయన స్పందన సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్‌తో కలిసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో కొనసాగుతున్న అసంఘటిత సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమలు పురోగాభివద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై కమిటీ సభ్యులతో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకం కింద అర్హులైన లబ్దిదారులకు గరిష్ఠంగా రూ.కోటి వరకు రుణం, ప్రాజెక్ట్ వ్యయంలో 35 శాతం వరకు రుణ అనుసంధాన రాయితీ (గరిష్ఠంగా రూ.10 లక్షలు) ఇస్తామన్నారు. ప్రాజెక్ట్ వ్యయంలో పది శాతం బెనిఫిషరీ వాటాను పెట్టుబడి పెట్టగలిగే ఆర్థిక సామర్థ్యం కలిగి ఉండాలన్నారు. ప్రస్తుత వ్యాపారంలో కొనసాగుతున్న అన్ని సూక్ష్మ పరిశ్రమల వారు దీనికి అర్హులని పేర్కొన్నారు. యువతీ యువ కులు, డ్వాక్రా మహిళలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, సహకార సంఘాలు స్త్రీలు నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకోవాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు కమిటీ సభ్యులు కషి చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా ఎపి ఎఫ్‌పిఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.మహాలక్ష్మి, డిఆర్‌డిఎ పీడీ ప్రసాద్, విజయభారతి, పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# 'కలెక్టర్‌తో రాయబారం' విజయవంతం

మాట్లాడుతున్న ఆర్ రఘు

మాట్లాడుతున వై.వెంకటేశ్వరరావు

సమస్యలు వివరిస్తున్న ఉపాధి కార్మికులు

డిఆర్‌ఒకు వినతిపత్ర అందిస్తున్న బీవీ రాఘవులు తదితరులు

మాట్లాడుతున్న డిఆర్‌ఒ ఎం.వెంకటేశ్వర్లు

పాటలు పాడుతున్న ప్రజానాట్య మండలి కళాకారులు

# విత్తనాలు, ఎరువులు సిద్ధం చేయాలి : కలెక్టర్

**ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)**

రైతులకు భరోసా కల్పించినప్పుడే రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు ఆశయం నెరవేరుతుందని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ జన్ను రాఘవరావు, జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ తో కలిసి వ్యవసాయ, పశుసంవర్ధక, ఉద్యానవన శాఖ, మత్స్యశాఖ అధికారులతో వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. తొలుత గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు వాటి అమలు తదితర అంశాల గురించి అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ పి. రాజాబాబు మాట్లాడుతూ రాబోయే ఖరీఫ్ అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు రైతులకు అందుబాటులో ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు పంట రుణాలు అందించడానికి బ్యాంక్‌లు, వ్యవసాయ శాఖ అధికారులు కృషి చేయాలన్నారు. రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని వ్యవసాయ, దాని అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. నకిలీ విత్తనాలతో ఎక్కడా రైతులు నష్టపోకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి వివిధ నియోజకవర్గ సభ్యులు పట్టపు శ్రీనివాసరావు (నాని), సామర్ల రామచంద్రరావు, శ్రీకాకుళపు నాగేశ్వరరావు, తెన్నేరు ప్రభాకరరావు పెరుమాళ్ళు, వేణుబాబు, జిల్లా వ్యవసాయ అధికారి ఎం విజయభారతి, డిడి మనోహరరావు, ఏడి నీలం మణిధర్, లీడ్ బ్యాంకు డైరెక్టర్ సార్ ఎం సాయిరాం, నాబార్డ్ డీడీఎం మిలింద్ చౌసల్కార్, జిల్లా పశు సంవర్ధక అధికారి చంద్రశేఖరరావు, ఏపీఎంఐపి పిడి విజయలక్ష్మి, ఉద్యానవనశాఖ జే.జ్యోతి, పట్టు పరిశ్రమ శాఖ అధికారి సత్యనారాయణ, మార్కెటింగ్ అధికారి నిత్యానందం, ,జలవనరుల అధికారి శ్రీనివాసరావు, విద్యుత్ అధికారి మురళీమోహన్, మార్క్ఫెడ్ డి ఎం మురళీ కిషోర్, ఏపీ సీడ్స్ డిఎం జే అనిత, మత్స్యశాఖ అధికారి శ్రీనివాసరావు, శాస్త్రవేత్తలు పలువురు రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ పి.రాజాబాబు

## బాధిత కుటుంబాలకు ఎంఎల్ఎ పరామర్శ

**ప్రజాశక్తి-ఉయ్యూరు**

చినఓగిరాలలో విద్యుదాఘాత, అగ్నిప్రమాద కుటుంబాలను ఎమ్మెల్యే కేపీ సారథి సోమవారం పరామర్శించారు. ఇటీవల గోసాల గ్రామంలో విద్యుద్ఘాతానికి గురై చిన ఓరాలకు చెందిన భట్టిప్రోలు అనూష మరణించారు. అదే కుటుంబానికి చెందిన మరో ముగ్గురు మహిళలు గాయపడి విజయవాడ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న సందర్భంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. హాస్పిటల్లో ఉన్నవారికి మెరుగైన వైద్యం అందించాలని హాస్పిటల్ యాజమాన్యానికి ఫోన్ ద్వారా సూచించారు. గ్రామంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో గుడిసె విజయకుమార్ కాలిపోగా అతనికి ఆర్థిక సాయం అందజేశారు.

బాధితులను ఓదార్చుతున్న ఎంఎల్ఎ కె.పి.సారథి

## ఉమ్మడి అభ్యసనంపై శిక్షణ

**ప్రజాశక్తి-పెదపారుపూడి**

తరచూ విద్యార్థులు గ్రంథాలయానికి వస్తుంటే జ్ఞానం పెంపొందుతుందని గ్రంథాలయ అధికారిణి ఎం వి ఎస్ లక్ష్మి అన్నారు సోమవారం వేసవి శిక్షణా తరగతుల్లో భాగంగా పెదపారుపూడి శాఖా గ్రంథాలయంలో గ్రంథ పాలకురాలు ఎంవిఎస్ లక్ష్మి ఆధ్వర్యంలో 'విద్యార్థులకు – ఉమ్మడి అభ్యసనం'పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు వివిధ రకాల పాఠ్యాంశాలు, జనరల్ నాలెడ్జ్, జీవిత విలువలు, కుటుంబ బంధాలు, పాఠశాల జీవితం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు దంతనాల భాస్కరరావు, విద్యావాలంటీర్లు కె.సీతామహాలక్ష్మి, పి.మోహనలక్ష్మి, కె.అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## మహిళలకు చంద్రబాబు మహాకానుక : కొల్లు

**ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)**

మహానాడు వేదికగా మహిళలకు, బీసీలకు చంద్రబాబు నాయుడు మహా కానుక ప్రకటించారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలో టిడిపి మచిలీపట్నం నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కీర్తిశేషులు నందమూరి తారక రామారావు తరువాత మహిళలకు, బీసీ లకు అండగా నిలిచింది చంద్రబాబు నాయుడు మాత్రమేనన్నారు. మహిళలకు ఆర్థిక స్వాలంబన కోసం ప్రతి మహిళకు నెలకు రూ.1500 చొప్పున 'మహాశక్తి' పేరుతో ఆర్థిక సహాయం, మహిళలు రక్షణ కోసం ప్రత్యేక చట్టం రూపొందిస్తామని చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోలో పెట్టడం సంతోషదాయకమన్నారు. చరిత్రలో మరో మైలు రాయిగా బీసీలకు బీసీ రక్షణ చట్టం రూపకల్పన అని కొనియాడారు. యువతకు మహాబలం పేరుతో రూ.3000 నిరుద్యోగ భృతి, ఐదు ఏళ్లలో 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పడంతో రాష్ట్రంలో యువత ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారరన్నారు. అన్నదాతకు ఆర్థిక ఆసరా పేరుతో ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేలు ఆర్థిక సహాయం చేస్తామని ప్రకటించారన్నారు. వై సిపి ప్రభుత్వం మాదిరి కాకుండా విద్యార్థులకు భవిష్యత్తు భరోసా కోసం ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా ప్రతి ఒక్కరికీ రూ.15 వేలు చొప్పున 'తల్లికి వందనం' పేరున ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. దీపం పథకం కింద ప్రతి మహిళకు ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, ఇంటింటికి మంచినీటి కుళాయి లక్ష్యంగా మంచినీటి పథకాలు ప్రకటించడంతో పేదల భవిష్యత్తుకు భరోసా కలుగుతుందన్నారు. మాజీ ఎంపి, టిడిపి జిల్లా అధ్యక్షులు కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ పేదవారిని ధనవంతులుగా చేసే ఏకైక లక్ష్యంతో నిరుద్యోగ యువతకు సాంకేతిక పరిజ్ఞానాన్ని, నైపుణ్యతను అందించి, ఆర్థిక తోడ్పాటు కల్పించి వారిని మంచి వ్యాపారస్తులుగా, తీర్చి దిద్ది వారిని ధనవంతులుగా తీర్చి దిద్దడమే పూర్ టూ రిచ్ అనే కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, నాయకులు బత్తిన దాస్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి : ఎపిడబ్ల్యుజెఎఫ్

**ప్రజాశక్తి కలెక్టరేట్ (కృష్ణా)**

జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎపిడబ్ల్యుజెఎఫ్ కృష్ణాజిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్‌కు వినతి పత్రం అందజేశారు. జర్నలిస్టుల డిమాండ్ల దినోత్సవంలో భాగంగా జర్నలిస్టులు ఎదకొంటున్న సమస్యల పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వినతి పత్రం అందజేశారు. వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు అందించాలనీ, నిబంధనల పేరుతో ఇబ్బందులకు గురిచేయటం తగదని పేర్కొన్నారు. ఫెడరేషన్ విజ్ఞప్తి మేరకు మండల విలేకరికి అక్రిడిటేషన్ ఇస్తామని కమిషనర్ హామీ ఇచ్చినా జిల్లాల కమిటీలకు ఆదేశాలు అందకపోవడంతో ఆ హామీ అమలు కావడం లేదని పేర్కొన్నారు. వెంటనే తదనుగుణంగా జిల్లాలన్నింటికీ ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్‌చేశారు. అక్రిడిటేషన్ కమిటీలలో ఏ.పి.డబ్ల్యు.జె.ఎఫ్ కు ఏ పి బిజెఎకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. జర్నలిస్టులపై దాడులను నివారించేందుకు ప్రభుత్వం రాష్ట్ర హోంశాఖ మంత్రి నేతృత్వంలో హైపవర్ కమిటీ, ఎస్‌పిల ఆధ్వర్యంలో జిల్లాల్లో కమిటీలు వేసేందుకు ఉత్తర్వులు ఉన్నప్పటికీ ఆ కమిటీ లను నియమించడం లేదని, తక్షణమే జర్నలిస్టులపై దాడుల నివారణకు వీలుగా హైపవర్ కమిటీని, జిల్లాల్లో ఎస్పి ఆధ్వర్యంలో కమిటీలను నియమించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. జర్నలిస్టులకు గహవసతి కల్పిస్తామని ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీని అమలు చేసేందుకు వీలుగా రాష్ట్రంలోని అర్హులైన జర్నలిస్టులకు గహవసతి కల్పించాలని కోరారు. మచిలీపట్నంలో గతంలో ఇచ్చిన ఇళ్ళ స్థలాలకు పొజిషన్ చూపించాలని విజ్ఞప్తి చేశారు .వినతి పత్రం అందజేసిన వారిలో రాష్ట్ర నాయకులు డి ఎస్ ఆర్ వి కె ప్రసాద్, మచిలీపట్నం కమిటి ప్రధాన కార్యదర్శి ఎస్ కె.షరీఫ్, సాయి,కె.జాకబ్,కొడాలి శ్రీను ఉన్నారు.

జెసికి వినతిపత్రాన్ని అందజేస్తున్న ఎపిడబ్ల్యుజెఎఫ్ నాయకులు

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### వైఎస్ఆర్ క్రాంతిపథం ఎపిఎం సాంబశివరావు

**ప్రజాశక్తి-ఉంగుటూరు**

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థిక పరిపుష్టిని సాధించాలని వైఎస్ఆర్ క్రాంతి పథం ఎపిఎం ఎం.సాంబశివరావు కోరారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. మహిళల కుటుంబాల్లో ఆర్థిక సాధికారత సాధించడం కోసం జగనన్న పాలవెల్లువ కార్యక్రమం ప్రవేశపెట్టారన్నారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా ఉంగుటూరు, గన్నవరం, బాపులపాడు, కంకిపాడు, తోట్లవల్లూరు, ఉయ్యూరు, పమిడిముక్కల, పామర్రు మండలాలను ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. ఆయా మండలాల్లో జగనన్న పాలవెల్లువ పథకం విజయవంతం చేయడానికి మొదటిగా లబ్దిదారులు గుర్తింపు ప్రక్రియ చేపట్టినట్లు చెప్పారు. ఉంగుటూరు మండలంలో. పెద్ద ఆవుటపల్లి, ఆత్కూరు, తేలప్రోలు, ఇందుపల్లి, ఉంగుటూరు, చాగంటిపాడు, వేంపాడు, తరిగొప్పల, మానికొండ గ్రామాల్లో తొలి విడతగా ఈ పథకం అమలుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. తొలుత లబ్ధిదారులను గుర్తించి వారికి ఒక్కొక్కరికి రూ.1లక్ష వరకు రుణం ఇప్పించి పాడి గెదెలను కొనుగోలు చేయిస్తామన్నారు. రుణం ద్వారా పాడి గేదెలను కొనుగోలు చేసిన పాడి రైతులు తమ పాలను ఆమూల్ పాల సేకరణ కేంద్రాల్లో విక్రయించాలన్నారు. పాడి రైతు నష్టపోకుండా తమ పాలను గిట్టుబాటు ధరకు విక్రయించుకునేందుకు ప్రభుత్వం అమూల్ సంస్థతో ఒప్పందం చేసుకుని గ్రామీణ ప్రాంతాల్లో పాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియకు ఎంపిక చేసిన గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు

### పమిడిముక్కల సిఐ ఎన్.చలపతిరావు

**ప్రజాశక్తి-పమిడిముక్కల**

శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తానని పమిడిముక్కల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎన్.చలపతిరావు చెప్పారు. పమిడిముక్కల సిఐగా సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. జిల్లా పోలీస్‌సూపరింటెండెంట్ పి.జాషువా ఆదేశాల మేరకు శాంతిభద్రతల పర్యవేక్షణకు తనవంతుగా కృషిచేస్తానని తెలిపారు. మహిళల భద్రత, రక్షణకు మొదటి ప్రాధాన్యత ఇస్తామన్నారు. మహిళలపై జరిగే నేరాలను నివారించటంలో బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తామన్నారు. నేరాలు పెరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేకూర్చుటానికి కృషిచేస్తామన్నారు. తమ పరిధిలో సమస్యలు చట్టపరిధిలో పరిష్కరించడానికి పోలీస్ యంత్రాంగం ద్వారా ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామన్నారు. పోలీస్ ప్రతిష్ట మరింత పెరిగేలా విధులు నిర్వర్తిస్తామన్నారు. ప్రజలతో మర్యాద పూర్వకంగా మెలుగుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో తమదైన పాత్ర పోషిస్తామన్నారు. అనంతరం సిఐ చలపతిరావును పమిడిముక్కల ఎస్ఐ సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు.



**ఎస్‌పిని కలిసిన సిఐ**

**మచిలీపట్నం అర్బన్ :** జిల్లా ఎస్పీ పి జాషువాను పమిడిముక్కల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎన్.చలపతిరావు సోమవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. 2007 బ్యాచ్‌కు చెందిన ఎన్.చలపతిరావు విజయవాడ సిసిఎస్ నుండి బదిలీపై పమిడిముక్కల సర్కిల్ ఇన్స్పెక్టరుగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా ఎస్పీను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు, మహిళల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఎలాంటి అసాంఘిక సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించాలని దిశా నిర్దేశం చేశారు.

## పిఎఫ్‌పై అవగాహనా కార్యక్రమం

**పామర్రు :** కృష్ణాజిల్లాలోని ఉద్యోగుల భవిష్యనిధికి సంబంధించిన సమస్యల పరిష్కరంలో భాగంగా కృష్ణాజిల్లా పామర్రులో సోమవారం నిధి ఆప్కే నిఖత్ కార్యక్రమం నిర్వహించారు. గుంటూరు ఇపిఎఫ్ రీజినల్ కార్యాలయం ఆధ్వర్యంలో పామర్రులోని సంధ్య ఆక్వా ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఇపిఎఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి పి.జవహర్‌లాల్ మాట్లాడుతూ ఉద్యోగులు, యాజమాన్యాలు, పింఛనుదారులకు ఇపిఎఫ్ గురించి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అధిక పింఛనుకు సంబంధించిన సమస్యలు, సందేహాలను తెలుసుకొని వాటిని నివత్తి చేశారు. అధిక పించనుకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ఇపిఎఫ్ కార్యాలయం తగిన చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఈకార్యక్రమంలో ఇపిఎఫ్ కార్యాలయ అధికారులు కె.శ్రీనివాస రావు, ఒ.శ్రీధర్ రెడ్డి, సంధ్య ఆక్వా ఎక్స్‌పోర్ట్స్ యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్రప్రభ విశ్రాంత ఉద్యోగి సుబ్బారావు మృతి

**ప్రజాశక్తి - భవానీపురం :** ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లలో పనిచేసిన విశ్రాంత ఉద్యోగి సిరిపురపు సుబ్బారావు (87) ఆదివారం మరణించారు. అనారోగ్యంతో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయారు. ఆయనకు భార్య, కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఆయన అల్లుడు వి.ఉదయ ఫణికుమార్ ప్రజాశక్తి విలేకరిగా ఉన్నారు. పలువురు జర్నలిస్టులు భవానీపురం హెచ్‌బి కాలనీలోని సుబ్బారావు స్వగృహానికి వెళ్లి ఆయన భౌతికకాయం వద్ద నివాళులర్పించారు. సోమవారం కష్ణలంకలోని స్వర్గపురిలో సుబ్బారావు అంత్యక్రియలు జరిగాయి. సుబ్బారావుకు ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఉద్యోగుల విశ్రాంత వైస్ ప్రెసిడెంట్ ఎసి వెంకట కష్ణన్ తదితరులు ఆయన మృతికి సంతాపం తెలిపారు. కుటుంబం సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. సుదీర్ఘకాలం ఆంధ్రప్రభలో పని చేసిన సుబ్బారావు ఉద్యోగుల, కార్మికుల హక్కుల కోసం పోరాడారని గుర్తు చేశారు. ఆయన భౌతికకాయాన్ని వెంకటేశ్వరరావు, నారాయణ బాబు, త్రినాథ్, జెవి సుబ్బారావు, శ్రీనివాసరావు, ప్రజాశక్తి ఉమ్మడి కృష్ణాజిల్లా కన్వీనర్ ఎం.బి.నాథన్, డి.యోహాన్, మాజీ కార్పొరేటర్ ఏదుపాటి రామయ్య తదితరులు సందర్శించి ఘన నివాళులర్పించారు.

# స్పందన దరఖాస్తులకు గుణాత్మక పరిష్కారం

### కలెక్టర్ డిల్లీరావు ఆదేశం

**ప్రజాశక్తి - విజయవాడ**

వివిధ సమస్యల పరిష్కారం కోసం స్పందనలో అందిన వినతులను గుణాత్మకంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. నగరంలోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో కలెక్టర్ డిల్లీరావు, డిఆర్‌వో కె. మోహన్‌కుమార్ ఆర్జీదారుల నుండి 102 వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలను సంబంధిత అధికారులు పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. సమస్యకు పూర్తి పరిష్కారం లభించక తిరిగి దరఖాస్తు చేసుకువాల్సిన పరిస్థితి అర్జీదారునికి రాకూడదన్నారు. అర్జీలను పూర్తిగా పరిశీలించి పునరావృతం అవుతున్న ఆర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జిల్లా నలుమూలల నుండి వ్యయప్రయాసాలతో అర్జీదారులు తమ సమస్య పరిష్కారం అవుతుందనే ఆశతో వినతిని సమర్పిస్తారని, వారి సమస్యను ఓర్పుతో విని సంతృప్తి చెందేలా పరిష్కరించే మార్గాన్ని వివరించాలన్నారు. అధికారులు సమస్యలపై సానుకూలంగా స్పందించిననాడే పరిష్కార మార్గం లభిస్తుందని, అప్పుడే ఆర్జీదారుడు స్పందనపై పెట్టుకున్న నమ్మకం నేరవేరుతుందన్నారు. స్పందనలోనే కాకుండా జగనన్నకు చెబుదాం, గ్రామ వార్డు సచివాలయాలు, 1902 కాల్ సెంటర్, స్పందన మొబైల్ యాప్, వెబ్ అప్లికేషన్ ద్వారా నమోదవుతున్న అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కారంపై అధికారులు దృష్టి పెట్టాలని కలెక్టర్ డిల్లీరావు అన్నారు. స్పందన కార్యక్రమంలో 102 అర్జీల నమోదు అయ్యాయి. వీటిలో అత్యధికంగా రెవెన్యూ 53, పోలీస్ 18, యంఏయుడి 7, పంచాయతీరాజ్ 5, హౌసింగ్ 3, విద్య2, డిఆర్‌డిఏ 2, ఉపాధి కల్పన 1, విభిన్నప్రతిభావంతుల సంక్షేమం 1, సోషల్ వెల్ఫేర్ 1, ట్రెజరీ 1, గనులు 1, వ్యవసాయ 1, ఏపిఎస్‌పిడిసిఎల్ 1, కార్మిక శ్శాఖ1, ఏపి ఎస్‌ఆర్‌టిసి 1, రిజిస్టర్ అండ్ స్టాంప్స్ 1, డ్వామా 1, బ్యాంకు 1 అర్జీలు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈకార్యక్రమంలో డిఆర్‌డిఏ పీడి కె.శ్రీనివాస్, డిఎస్‌వో పి కోమలి పద్మ, డ్వామ పిడి జె. సునీత, ఐసిడిఎస్ పీడి జి. ఉమాదేవి, డిఇవో సివి రేణుక, డియంహెచ్‌వో డా. యం. సుహాసిని, హౌసింగ్ పిడి రజినీ కుమారి, పశుసంర్థక శాఖ జెడి కె. విద్యాసాగర్, జిల్లా సర్వే అధికారి కె. సూర్యారావు, డిసివో సిహెచ్ శైలజ, గ్రామ వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి కె. అనురాధ, ఉద్యాన శాఖ జిల్లా అధికారి బాలాజీ కుమార్, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఎస్ నాగమణమ్మ, మార్కెటింగ్ ఏడి కిశోర్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నేడు ఎపి జెఎసి అమరావతి దీక్ష

**ప్రజాశక్తి - అమరావతి బ్యూరో**

ఎపిజెఎసి అమరావతి ఉద్యమ కార్యాచరణలో భాగంగా మంగళవారం విజయవాడ ధర్నా చౌక్‌లో ఒకరోజు నిరాహారదీక్ష చేయనున్నట్లు ఎపి జెఎసి అమరావతి జనరల్ సెక్రటరీ వైఎస్ రావు, ఎన్‌టిఆర్ జిల్లా చైర్మన్ డి శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈదీక్షలో గ్రామ, వార్డు సచివాలయ, సిపిఎస్ ఉద్యోగులు, పెన్షనర్లు, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులతోపాటు ఎపి జెఎసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు పాల్గొంటారని తెలిపారు.


**ప్రకటన**

నా క్లయింటు ఎన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ పట్టణం, మారుతి నగర్ కాపురస్తులు అయిన పూతబోయిన సూర్య ప్రకాశరావు గారి కుమారుడు మణిదీప్ గారు నాకు యిచ్చిన సంజాయిషీ ప్రకారం పత్రికాముఖంకా తెలియజేయునది ఏమనగా

నా క్లయింటునకు కృష్ణాజిల్లా, కోడూరు మండలం, రామకృష్ణాపురం గ్రామంలో గల ఈ దిగువ షెడ్యూలు ఆస్తి ఉల్లిపాలెం, పి.ఎ.సి.ఎస్ ద్వారా ఎల్.టి లోన్ తీసుకోనుటకు అప్పిలికేషన్ దాఖలు చేయగా సదరు బ్యాంకు వారు ఎమైనా అభ్యంతరములు ఉన్నవా, లేనిచో తెలుసుకొనుటకు పేపర్ ప్రకటన కోరిఉన్నారు. సదరు బ్యాంక్ వారు ఉత్తర్వుల మెరకు ఈ దిగువ షెడ్యూలు ఆస్థిపై ఎట్టి అభ్యంత్రములు ఉన్నఎడల ఈ పేపరు ప్రకటన చూచిన మొదలు ఒక వారంలోపు నా క్లయింటు తరుపున నాకుగాని, పైన తెలిపిన బ్యాంక్ వారికి గాని అభ్యంత్రములు తెలియ జేయగలరు అని కోరుచున్నాము.

**షెడ్యూలు:** కోడూరు మండలం, రామకృష్ణాపురం గ్రామంలో గల స్థిరాస్థి వివరం

RS No:295/A1,A2 లో యం:2-31 సెంట్ల
RS No:295/A1,A2 లో యం:2-03సెంట్ల
RS No:287/ లో యం:0-63 1/2 సెంట్ల
RS No:288 లో యం:0:02 1/2 సెంట్ల
వెరసి యం 5-00 మాగాణి భూమి

అవనిగడ్డ
28-05-2023

ఇట్లు
**ఇమ్మడిశెట్టి సుబ్బారావు,బి.ఎ., ఎల్.ఎల్.బి.,**
**న్యాయవాది,**
**అవనిగడ్డ**



**జనరల్ నోటీసు**

**IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE AT GUDIVADA**
**succession O.P. No. 1/2023**

Between :
Puritipati Krishna Reddy, S/o Late Venkata Reddy, Hindu, Aged 65 years, R/o H.No. 1-2-33/47/12, Plot No.61, ASR Raju Nagar, Street No.4, Nizampeta Road, Hydernagar, Kukatpally, Hyderabad, Telangana State. ... Petitoner

And
The Assistant Commissioner,
Employees Provident Fund Organization,
Prasanthi Nagar, TSRTC Bus Complex,
2nd Floor, Near Y Junction, Kukatpally,
Telangana State - 500018.... Respondent

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై నెంబరు ఓ.పి.లోని పిటీషనర్ అన్నయ్య అయిన పురిటిపాటి సూర్య ప్రభాకరరెడ్డి గారు మెగా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, బాలానగర్, హైదరాబాద్ నందు ఉద్యోగం చేస్తూ ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ క్రింద అకౌంట్ నెం. AP/KKP/32782/2948 ద్వారా పై నెంబరు ఓ.పి.లోని రెస్పాండెంట్ వద్ద చెల్లించినాడు. అని దరిమిలా సదరు పురిటిపాటి సూర్య ప్రభాకరరెడ్డి గారు తన స్వగ్రామం అయిన కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, డోకిపర్రు గ్రామంలో ది. 7-8-2021నాడు చనిపోయినాడు. అని చనిపోయిన అతనికి పిటీషనర్ తప్పవేరే వారసులు ఎవరూ లేరని, కావున రెస్పాండెంట్ వద్ద వున్న ప్రావిడెంట్ ఫండ్ మొత్తం రూ.2,55,889 (అక్షరాలా రెండు లక్షల యాభై ఐదు వేల ఎనిమిది వందల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే) తీసుకొనుటకు గాను పురిటిపాటి సూర్య ప్రభాకరరెడ్డి గారికి పిటీషనర్ తప్ప వేరే వారసులు ఎవ్వరూ లేరని ప్రకటించవలసినదిగా పై కోర్టు వారి వద్ద సక్సెషన్ ఓ.పి. దాఖలు చేసియున్నాడు. ఈ విషయంపై ఎవరికైనా ఏ విధమైన అభ్యంతరములు వున్న యెడల పై కోర్టువారి ఎదుట ది.15-6-2023 నాడు ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరయి తమ ఆక్షేపణలు తెలియజేసుకొన వలెను. లేనిచో శ్రీ కోర్టువారు తగు ఉత్తర్వులు జారీ చేయుదరని తెలియజేయడమైనది.

వాయిదాతేది: 15-6-203

ఇట్లు
**కె.మురళి,**
**న్యాయవాది, గుడివాడ.**
సెల్ : **9440117659,**



**CHANGE OF NAME**

**I, POOJA BABULAL (Old Name)** Resident of D.No. 11-32-3, Challam Raju Vari Street, Near Ramanayya Cool Drink Shop, One Town, Vijayawada,NTR District, AP-520001. My Name has been changed to **POOJA** Here after my name is known as **POOJA**.



**CHANGE OF NAME**

**I, KARISHMA KAILASH KUMAR (Old Name)** Resident of D.No. 27-25-28, Kaspa Vari Street, Governorpet, Vijayawada, NTR District, AP-520002. My Name has been changed to **KARISHMA JAIN** Here after my name is known as **KARISHMA JAIN.**



IN THE COURT OF THE VII ADDL. DISTRICT JUDGE: VIJAYAWADA
I.A.No.815 / 2022,
I.A.No.816 / 2022,
I.A.No.817 / 2022
in O.S.No.232 / 2015

Between:
Smt. Palnati Lakshmi,W/o Venkata Swamy Naidu, Indian, Hindu, aged about 67 years, Properties, Ayyappa Nagar, Patamata,Vijayawada, Krishna District ……Petitioner / Plaintiff

And

1. Koneru Poornachandra Rao (Died)
2. Koneru Jhansi Lakshmi,W/o Koneru Poornachandra Rao, Hindu, aged about 63 years,Properties, Door No.39-2-19A, Plot No.30A,City Central Colony, Labbipet, Vijayawada-10
3.Koneru Sri Lakshmi, W/o Pinnamaneni Mahesh, D/o Koneru Poornachandra Rao, Hindu, aged about 44 years, Properties, 345 Falls,ROVEDR ROCKVILLE, MARYLAND, USA
4. Dr.Koneru Kalyani Sree, D/o Koneru Poornachandra Rao, Hindu, aged about 40 years, Annapurna Residency, Near Coffee Day, D.V. Manor Road, Vijayawada-10
5. Koneru Pavan Kumar,S/o Koneru Poornachandra Rao, Hindu, aged about 42 years, Plot No.E-2,House No.17 (Old No.9), Padmanabha avenue, 2 nd Main Road, Gandhi Nagar, Adayar-600020, Chennai
….Respondents

*****

In the above mentioned Proceedings the Hon'ble VII Addl. District judge Court,Vijayawada was pleased to order Notices to the Respondents No.2 to 5 by way of publication as substitute of service. The above matter is stands posted to19-06-2023. Hence the Respondents No.2 to 5 are requested to attend before the above mentioned Hon'ble Court on 19-06-2023 at 10.30 A.M., either in person or through their advocates failing which the matter will be decided exparte.

Ch.Manmadha Rao,
Smt.Ch.Nirmalatha,
Advocates, Labbipeta,
Vijayawada-10,
Cell.9885443339

Vijayawada,
28-05-2023


## మొదటి పేజీ తరువాయి

## దశలవారీగా అమరావతిలో ఇళ్ల పట్టాలు

ప్రదేశంలో వారికి జియో ట్యాగింగ్ చేయనున్నట్లు చెప్పారు. అనంతరం లబ్దిదారుల నుండి ఆప్షన్ తీసుకుని పట్టాలను పంపిణీ చేస్తామని తెలిపారు. ఎంఎల్‌ఎ మల్లాది విష్ణు మాట్లాడారు. అనంతరం అమరావతి ఆర్ 5 జోన్లోని నిడమర్రు లేఅవుట్లో ఇళ్ళ స్థలాలను మంజూరైన లబ్దిదారులకు క్షేత్రస్థాయిలో కలెక్టర్ డిల్లీరావు, శాసనసభ్యులు మల్లాదివిష్ణువర్థన్ పట్టాలను పంపిణీ చేశారు. మంగళవారం మరో 6,700 మంది, బుధవారం 4 వేల మంది లబ్దిదారులకు వారికి కేటాయించిన భూములను స్వయంగా లబ్దిదారులకు చూపించి పట్టాల పంపిణీ చేయనున్నామని కలెక్టర్ తెలిపారు. ఈకార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయరు ఆవుతు శ్రీ శైలజారెడ్డి, జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్ కుమార్, సబ్ కలెక్టర్ అదితి సింగ్, తహాశీల్దార్ సిహెచ్.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గళమెత్తిన జర్నలిస్టులు

జాయింట్ కలెక్టర్ అపరాజితా సింగ్‌కు, నందిగామలో ఆర్‌డిఒకు వినతిపత్రాలు సమర్పించారు. విజయవాడలో జరిగిన కార్యక్రమంలో ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర నాయకులు ఎ.అమరయ్య, పరమేశ్వరరావు, ఎపిబిజెఎ రాష్ట్ర నాయకులు జి.వి.రంగారెడ్డి, విజయవాడ నగర అధ్యక్ష కార్యదర్శులు కె.కలిమిశ్రీ, ఎం.బి.నాథన్, కృష్ణాజిల్లా కార్యదర్శి వై.శ్రీనివాస్, నగర నాయకులు విహెచ్.రాజు, రాఘవేంద్ర శేఖర్, డి.యోహాన్, చుక్కా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**AUCTION NOTICE**
**IN THE HONOURABLE COURT OF THE XVI ADDITIONAL DISTRICT JUDGE ATNANDIGAMA, KRISHNA (NTR)DISTRICT,**
**E.P.1429/2021 IN A.A.656/2011**

**Between:**
M/s. SHRIRAM TRANSPORT FINANCE COMPANY LIMITED ... DHr
**And:**
SRINIVASA ENGINEERING CONSTRUCTIONS COMPANY, Rep by its Managing partner
Potluri Vishnu Vardhana Rao and another ... JDr's

**SALE OF IMMOVABLE PROPERTY**

The General Public/ Interested bidders are hereby informed that in the above E.P. the below mentioned immovable properties belonging to Judgment Debtor herein are ordered for Sale in an open court auction, the said auction is to be held on 14-06-2023 in the premises of XVI Additional District Judge at Nandigama, Krishna (NTR) District at 10:30 Am.

**SCHEDULE OF THE PROPERTY**

Schedules of Immovable Property belongs to 1nd JDR Mr. Potluri.VishnuVardhana Rao acquired under sale deed dated 16-12-1998 executed by Mr. Yerramreddy Venkateswara Rao under registered sale Deed No. 2314/1998 SRO kanchikacherla, Krishna (NTR) District.

Krishna (now NTR) District, kanchikacherla S.R.O, paritala Gram Panchyat and Village in Survey No.273/1A, an extent of Ac 0.78 cents of Dry land, being bounded by
East: Land of Mandala Nageswararao, Mutayya and others
South: Land of Namburi Venkayya
West: Land of ThotaNagalakshmi and others
North: Land of Mandala Mariyamma and others
DHR'S VALUE Rs.20,00,000/-
// BY ORDER OF THE COURT//
**T.V.V.S.SARMA,** Advocate,Nandigama, Krishna District

## విమానాశ్రయంలో నారా లోకేష్‌కు వీడ్కోలు

**ప్రజాశక్తి-గన్నవరం**

టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌కు సోమవారం గన్నవరం విమానాశ్రయంలో పార్టీ నాయకులు ఘనంగా వీడ్కోలు పలికారు. కడపలో యువ గళం పాదయాత్రను చేపట్టేందుకు ఆయన విమానంలో వెళ్లారు. గన్నవరం మాజీ ఉప సర్పంచ్, టిడిపి పట్టణ అధ్యక్షులు జాస్తి శ్రీధర్‌రావు ప్రత్యేకంగా లోకేష్ ను కలిసి పట్టు వస్త్రాలు

లోకేష్‌ను అభినందిస్తున్న టిడిపి నాయకులు

సమర్పించడంతో పాటు తిరుపతమ్మ అమ్మవారి చిత్రపటం బహూకరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వైవిబి పుట్టినరోజు వేడుకలు

**ప్రజాశక్తి-ఉయ్యూరు**

మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ పుట్టినరోజు వేడుకలు సోమవారం ఉయ్యూరులో పలు చోట్ల ఘనంగా నిర్వహించారు. 15వ

కేకును కట్‌చేస్తున్న వై.వి.బి.రాజేంద్రప్రసాద్

వార్డులో పార్టీ బీసీ సాధికార సగర అధ్యక్షుడు జంపన వీర శ్రీనివాస్ ఆధ్వర్యంలో 11, 12 వార్డుల్లో కౌన్సిలర్ పలియాల శ్రీనివాస్, బూరెలనరేశ్, ఐదవ వార్డులో పరిమి భాస్కర్, 16వ వార్డులో ఆరేపల్లి సుబ్బారావు, చలపతి శ్రీను, పెద్దమసీదు సెంటర్లో సయ్యద్ జబీలా, నాగన్న గూడెం, సుందరమ్మపేటతో పాటు స్థానిక ప్రధాన సెంటర్లో ఏర్పాటుచేసిన వేడుకల్లో రాజేంద్రప్రసాద్ పాల్గొని కేక్ కట్‌చేశారు. ఈసందర్భంగా పలువురు వైవిబి రాజేంద్రప్రసాద్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## 1000 మందికి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

**ప్రజాశక్తి-పెడన**

పట్టణంలో సోమవారం డొక్కా సీతమ్మ మజ్జిగ పంపిణీ కార్యక్రమం జనసేన పార్టీ నాయకులు యడ్లపల్లి రామ్ సుధీర్ అధ్వర్యంలో జరిగింది. పట్టణంలోని స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని డాక్టర్ బి.అర్ అంబేద్కర్ విగ్రహం వద్ద రామ్ సుధీర్ పట్టణ ప్రజలకు మజ్జిగ ప్యాకెట్లను అందచేశారు. అనంతరం జనసైనికులు బంటుమిల్లి రోడ్ సెంటర్ వద్ద, గూడూరు రోడ్ లోని రైల్వే గేట్ వద్ద మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కూనపరెడ్డి రంగయ్య, పోలగాని లక్ష్మీ నారాయణ, పుల్లేటి దుర్గారావు, పేరిశెట్టి విఘ్నేశ్వరరావు, క్రోవి సుందరరాజు, వరుదు రాము, బత్తుల సాంబశివరావు, కొప్పినీటి శివమణి, కటకం మహేష్, సాయి కిరణ్, నంద కిషోర్, సుబ్బు, అంజిబాబు, వినోద్, సాయి, పెన్నేరు మణికంఠ, పవన్, జనసైనికులు పాల్గొన్నారు.

వినతిపత్రాన్ని అందజేస్తున్న జంపాన శ్రీనివాసగౌడ్

అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ పి.రాజాబాబు

## 1 నుంచి మలేరియా నిర్మూలనా మాసోత్సవం

**ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)**

జూన్ 1 నుంచి 30వ తేదీ వరకు మలేరియా వ్యతిరేక మాసంగా పాటించాలని జిల్లా కలెక్టర్ పి.రాజబాబు కోరారు. సోమవారం కలెక్టరేట్ లోని స్పందన మీటింగ్ హాల్లో జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్ఓ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్డిఓ ఐ.కిషోర్ లతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అర్జీదారుల సమస్యలు, అభ్యర్థనలను జిల్లా కలెక్టర్ ఆలకించి, సంబంధిత అధికారులను పిలిపించి వివరాలు కోరి సానుకూలంగా పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజలకు మలేరియా నివారణ కార్యక్రమాల గురించి విస్తృతంగా అవగాహన కల్గించాలన్నారు. అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్యం సజావుగా జరిగేలా చూడాలన్నారు. దోమలు వృద్ధి చెందకుండా అన్ని రకాల ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. మండలాల ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కేంద్రానికి రాకుండా మండలాల్లో జరిగే స్పందన కార్యక్రమంలో అర్జీలు అందజేయాలన్నారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జూన్ 2న గుడివాడ అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో నిర్వహిస్తున్న జాబ్ మేళా గోడపత్రాన్ని జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్, డీఆర్ఓ, ఆర్డిఓ, స్కిల్ డెవలప్మెంట్ అధికారి శ్రీనివాసు ఆవిష్కరించారు. ఈ అవకాశాన్ని ఎస్ఎస్సి, ఇంటర్ ఐటిఐ, డిప్లమా, ఏదేని డిగ్రీ, బీటెక్ ఉత్తీర్ణులైన నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో జ్యోతిబసు, డిఆర్డిఏ పిడి పిఎస్ఆర్ ప్రసాద్, డిపిఒ నాగేశ్వర్ నాయక్, మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య, డిఎస్ఓ పార్వతి, డిఎంహెచ్వో డాక్టర్ గీతాబాయి, ముడ విసి రాజ్యలక్ష్మి, సర్వే భూ రికార్డుల ఏడి గోపాల్ రాజా, జిల్లా రిజిస్ట్రార్ ఉపేంద్ర రావు, జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి సరస్వతి, బీసీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్, డీఈవో తహేరా సుల్తానా, ఐసిడిఎస్ పిడి స్వర్ణ, పౌరసరఫరాల సంస్థ డిఎం శ్రీధర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న కొడాలి నాని

## త్వరలోనే లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు : కొడాలి

**ప్రజాశక్తి-గుడివాడ**

త్వరలోనే టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందజేయబోతున్నామని మాజీ మంత్రి, గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) తెలిపారు. గుడివాడ మండలం మల్లాయిపాలెంలో టిడ్కో లేఔట్‌లో అధికార యంత్రాంగంతో కలిసి ఎమ్మెల్యే కొడాలి నాని పర్యటించారు. అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. లేఅవుట్‌కు రావడానికి ప్రత్యామ్నాయ మార్గంగా అభివృద్ధి చేసిన కాలువ గట్టు రహదారి పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. రైల్వే అనుమతులతో మందపాడు రైల్వే ట్రాక్ కింద నుండి, లేఔట్‌కు త్రాగునీటి పైప్ లైన్ల ఇంటర్ కనెక్షన్ ఏర్పాటుకు అనుమతులు రావడం, నేడు పనులు కూడా ప్రారంభం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాలువ గట్టుపై ఏర్పాటు చేస్తున్న రెండు ప్రత్యామ్నాయ వంతెనల నిర్మాణ పనులు కూడా త్వరగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఫ్లాట్ల లబ్ధిదారులకు అతి త్వరలోనే ఇళ్ళను అప్పగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, నాయకులు పాలడుగు రాంప్రసాద్, మున్సిపల్, టిడ్కో అధికారులు పాల్గొన్నారు.

## బోళ్లపాడు విఆర్ఒపై చర్యలకు వినతి

**ప్రజాశక్తి-ఉయ్యూరు**

ఉయ్యూరు మండలం యాకమూరు గ్రామం పూర్వపు గ్రామ పరిపాలనాధికారి బొప్పన గోపాలకృష్ణ, విజయవాడ ఆర్‌డిఒ, తోట్లవల్లూరు తహశీల్దార్ సంతకాలను ఫోర్జరీ చేసి పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేసినట్లు ఎస్‌సి. సొసైటీ (ఎంక్వైరీ ఆఫీసర్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి.చంద్రలీల తన విచారణ నివేదికలో రుజువైనట్లు పేర్కొన్నారని సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. సోమవారం ఉయ్యూరులో జరిగిన స్పందన కార్యక్రమంలో గ్రామ పరిపాలనాధికారి బొప్పన గోపాలకృష్ణపై తగిన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని సెప్టెంబర్ 22, 2022న 8 నెలల క్రితమే జిల్లా కలెక్టర్‌కు నివేదిక సమర్పించారని పేర్కొన్నారు. ఇప్పటికైనా విఆర్ఒపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు.

## గ్రామ వాలంటీర్లకు ఘన సన్మానం

**ప్రజాశక్తి - గుడివాడ**

సేవావజ్ర, సేవరత్న, సేవామిత్ర పురస్కారాలకు ఎంపిక కాబడిన గుడివాడ రూరల్ మండల వాలంటీర్లకు ఘనంగా సన్మాన

సన్మానం పొందిన వాలంటీర్లు వీరే..

కార్యక్రమం జరిగింది. సోమవారం గుడివాడ పట్టణంలోని మార్కెట్ యార్డ్‌లో వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషణ్ అధ్యక్షతన ఎంపీపీ గద్దె పుష్ప రాణి, జెడ్పీటీసీ గోళ్ళ రామకష్ణ ల చేతుల మీదగా సన్మాన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి మండల అధ్యక్షులు మట్టా జాన్ విక్టర్, డిఎల్డీవో కెఎస్ఎస్ సుబ్బారావు, ఎంపీడీవో అనిగాని వెంకటరమణ, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ అట్లూరి వెంకటేశ్వరరావు, ఈవోపిఆర్డీ డి.వెంటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ సర్పంచులు, వివిధ మండల స్థాయి, గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## కాల్వల మరమ్మతులకు ప్రాధాన్యత

### పమిడిముక్కల ఇరిగేషన్ ఎఇ సత్యనారాయణ

**ప్రజాశక్తి-పమిడిముక్కల**

రాబోయే ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని కాల్వల ఆధునీకీకరణకు రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకుందని పమిడిముక్కల ఇరిగేషన్ ఎఇ సత్యనారాయణ చెప్పారు. ఆయన ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. కృష్ణాజిల్లా ఇరిగేషన్ అధికారుల ఆదేశాల మేరకు పమిడిముక్కల మండల పరిధిలోని పలు కాలువల మరమ్మతులు, బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. శిథిలమైన చోట్ల మరమ్మత్తులు, బలహీనంగా ఉన్న చోట్ల కాల్వగట్ల బలోపేతానికి ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు. మేడూరు, కృష్ణాపురం, హనుమంతపురం, మొవ్వ ప్రాంతాల్లో కాల్వలకు మరమ్మతు పనులు జరుగుతున్నాయన్నారు. త్వరలోనే ఈ పనులు పూర్తిచేస్తామన్నారు. కాల్వలకు నీటిని విడుదల చేసే లోపేగానే పనులు పూర్తయ్యేలా కృషిచేస్తామన్నారు. రాష్ట్రప్రభుత్వం జూన్‌లో ఖరీఫ్ వ్యవసాయం నిమిత్తం కాల్వలకు నీటిని విడుదల చేసే అవకాశం ఉందన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల రిలే దీక్ష

**ప్రజాశక్తి - గుడివాడ**

ఎపిజిఇఎ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని ఎపిజిఇఎ గవర్నమెంట్ అసోసియేషన్ రిలే నిరాహార దీక్షను చేపట్టారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులను చిన్న చూపు చూస్తోందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరారు. సిపిఎస్‌ను రద్దుచేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలని కోరారు. ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు అందజేయాలనే చట్టం తీసుకురావాలన్నారు. అన్ని శాఖల్లో కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కోరారు. ఉద్యోగుల జిపిఎఫ్ కు భద్రత కల్పించాలని, 11వ పి.ఆర్.సి లోని డిఏ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్‌చేశారు. ఈ రిలే నిరాహారదీక్షలో గుడివాడ తాలూకా యూనిట్ ప్రెసిడెంట్ కే.దుర్గేష్, సెక్రటరీ రాజేష్, అసోసియేట్ ప్రెసిడెంట్ రాధాకృష్ణ, లేబర్ ఆఫీసర్ బిందు, వైస్ ప్రెసిడెంట్ ఆర్ జోజి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

దీక్షలో పాల్గొన్న ఉద్యోగులు

# అర్జీల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

● రూరల్ డిసిపి అజిత వేజెండ్ల

**ప్రజాశక్తి-విజయవాడ** : ప్రజల నుంచి వచ్చిన అర్జీల పరిష్కారానికి ఆయా పోలీస్‌స్టేషన్ల ఎస్‌హెచ్‌ఒలు చర్యలు తీసుకోవాలని రూరల్ డిసిపి అజిత వేజెండ్ల ఆదేశించారు. ఎన్. టి. ఆర్. జిల్లా పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం జరిగింది. సి.పి కార్యాలయం పరిధిలోని ప్రజల నుంచి వచ్చిన అర్జీలను డిసిపి స్వీకరించి, పరిశీలించారు. బాధితులు నుండి వివిధ సమస్యలు, వినతులు, విజ్ఞప్తులకు సంబంధించి నేరుగా భాదితులతో మాట్లాడటంతో పాటుగా, నడవలేని వికలాంగులు, వద్ధుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. స్పందనలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వార సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లకు సత్వరమే చర్యలు తీసుకోవాలని డిసిపి ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదుల్లో నగదు లావాదేవీలకు సంబంధించినవి 11 ఫిర్యాదులు, భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు సంబంధించినవి 11 ఫిర్యాదులు, సివిల్ వివాదాలకు సంబంధించినవి 05 ఫిర్యాదులు, వివిధ మోసాలకు సంబంధించినవి 06 ఫిర్యాదులు, స్పీడ్ అప్ ఎప్ఐఆర్ కు సంబంధించినవి ఒక ఫిర్యాదు, ఇంటి అద్దెకు సంబంధించినవి 01 ఫిర్యాదు, ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలుకు, సంఘటనలకు సంబంధించినవి 14 ఫిర్యాదులు, మొత్తం 49 ఫిర్యాదులును స్వయంగా డిసిపి స్వీకరించారు.

ఫిర్యాదులను స్వీకరిస్తున్న రూరల్ డిసిపి అజిత వేజెండ్ల

## 'వాహిని'లో ప్రాంగణ ఎంపికలు

**ప్రజాశక్తి - తిరువూరు** : స్థానిక శ్రీ వాహిని ఇంజనీరింగ్ కళాశాలలో మల్టీ నేషనల్ కంపెనీ ప్రతినిధి బృందం ప్రాంగణ ఎంపికలు సోమవా రం నిర్వహించారు. చివరి సంవత్సరం ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు బి.నాగ సుబ్బారెడ్డి, వి.సాయిభావన, డి. మాలి క్ భాష, సిహెచ్.కావ్యసుధ, ఎం.నాగదే వి, వి.సుమంత్ నాయుడు లు ప్రముఖ మల్టీ నేషనల్ సొనాటా సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగాలు పొంది నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రంగా నాగేంద్రబాబు తెలిపారు. ఈసందర్భం గా ఎంపికైన విద్యార్థులను కళాశాల చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, కార్యదర్శి ఊటుకూరు సుబ్రహ్మణ్యం, కరస్పాండెంట్ పోట్రు నాగేశ్వరరావు, కోశాధికారి ముత్యాల కిషోర్ బాబు తదితరులు అభినందనలు తెలిపారు

## ప్రహరీగోడ నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాశక్తి -నందిగామ** : నందిగామ మండలం పల్లగిరి గ్రామంలో ముస్లిం స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణంకు ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ సోమవారం శంకుస్థాపన చేశారు. 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ.5 లక్షల అంచనా వ్యయంతో స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణ పనులు ప్రారంభించారు. స్మశాన వాటిక భూములు అన్యాక్రాంతం కాకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అవసరమైన చోట స్మశాన వాటిక లకు ప్రత్యేకంగా భూములను కేటాయిస్తున్నమని ఎమ్మెల్సీ పేర్కొన్నారు . గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నమని తెలిపారు. "గడపగడపకు -మన ప్రభుత్వం" కార్యక్రమంలో ప్రజలు తెలిపిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తున్నామన్నారు. గ్రామ సర్పంచ్ చాగంటి రవికిరణ్ రెడ్డి, ఎంపీటీసీ వేల్పుల రాము, కో ఆప్షన్ సభ్యులు అలీషా, మన్నెం దాసు, యార్లగడ్డ సత్యనారాయణ ప్రసాద్ పాల్గొన్నారు .

## నందిగామ సిఐగా హనీష్ బాధ్యతల స్వీకరణ

**ప్రజాశక్తి -నందిగామ** : నందిగామ పట్టణ సిఐగా హనీష్ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ సిఐగా పని చేస్తున్న కే. సతీష్ గత రెండు రోజుల క్రితం బదిలీ అయ్యారు. అయితే సిఐ హనీష్ విజయవాడ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీస్ కమిషనర్ పిఆర్ఓ గా పని చేస్తూ నందిగామ సిఐగా వచ్చారు. ఈ సందర్భంగా సిఐ హనీసు మాట్లాడుతూ నందిగామ పట్టణంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకు రాగానే పరిష్కరిస్తామని తెలిపారు . పట్టణంలో శాంతిభద్రతలకు విఘాతం కలగ కుండా ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకుంటామని అన్నారు.

**సీఐ సతీష్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయానికి బదిలీ**

నందిగామ సిఐగా పనిచేస్తున్న సతీష్ సోమవారం విజయవాడ కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఆత్మీయంగా సత్కరించారు.

# వాడీవేడిగా నందిగామ మున్సిపల్ సమావేశం

**ప్రజాశక్తి -నందిగామ** : వేసవి కాలంలో మంచినీటి ఎద్దడి పరిష్కరించాలని కోరుతూ కౌన్సిలర్లు అధికారులపై ధ్వజమెత్తారు. సోమవారం నందిగామ మున్సిపల్ కమిషనర్ సమావేశం మున్సిపల్ చైర్మన్ మండవ వరలక్ష్మి అధ్యక్షతన జరిగింది. వేసవికాలంలో మంచినీరు సరఫరాలేని ప్రాంతాల్లో మంచినీరు సరఫరా చేయడానికి ఒకటి నుండి 20 వార్డులకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాకు 26 లక్షల మంజూరయ్యాయని చెప్పారు. నందిగామ పట్టణంలో ఆశీలు పన్ను వసూళ్లలో అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎస్ జయరాం, వైస్ చైర్ పర్సన్స్ మాడుగుల నాగరత్నం ,ఓర్సు లక్ష్మి, వైసిపి టిడిపి కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న చైర్పర్సన్ మండవ వరలక్ష్మి

## రైతుబజార్లో కుళ్లిన టమాటాల విక్రయం

**ప్రజాశక్తి -నందిగామ** : నందిగామ రైతుబజార్‌లో కుళ్ళిపోయిన కూరగాయలు, కుళ్ళిపోయిన టమాటాలను బహిరంగ పెట్టి విక్రయిస్తూ ప్రజల జీవితాలతో ఆరోగ్యాలతో టమాట కాంట్రాక్టర్ చెలగాటమాడుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. నందిగామ రైతుబజార్ ఈవో బాధ్యత లేకుండా వ్యవహరించడం వల్ల కాంట్రాక్టర్ ఇష్టం వచ్చినట్టు కుళ్లిపోయిన టమాటాలు విక్రయిస్తున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతు బజార్లో కుళ్ళిపోయిన కూరగాయలు టమాటాలు విక్రయిస్తున్నా ఉన్నత అధికారులు కనీసం కన్నెత్తి చూడటం లేదు. నందిగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ మున్సిపల్ కమిషనర్ కనీసం దృష్టి సారించడం లేదని, ఇప్పటికైనా అధికారులు స్పందించి నందిగామ రైతు బజార్లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలని ప్రజల ముక్తకంఠంతో కోరుతున్నారు.

## వాలంటీర్లకు సత్కారం

**ప్రజాశక్తి-వీరులపాడు** : ప్రజా సంక్షేమ పథకాలు పేదలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తున్న గ్రామ వాలంటీర్లను సోమవారం నందిగామ శాసనసభ్యులు డాక్టర్ జగన్మోహన్రావు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ జాతిపిత గాంధీజీ కలలో ఉన్న గ్రామ స్వరాజ్యం అభివృద్ధి చెందాలంటే అధికారులు గ్రామం వాలంటీర్లతో ప్రజా సంక్షేమ పథకాలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అందేటట్టు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు కోటేరు శ్రీలక్ష్మి, జిల్లా పరిషత్ సభ్యురాలు కీర్తి సౌజన్య, ఎండిఓ అరుంధతి దేవి పాల్గొన్నారు.

వాలంటీర్లను సత్కరిస్తున్న దృశ్యం

## ఎంజీ మోటార్స్ అడ్వాన్స్ బ్లాక్ స్ట్రోక్ కారు ఆవిష్కరణ

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్** : ఎం.జీ మోటార్స్ ఆధ్వర్యంలో అడ్వాన్స్ గ్లోస్టర్ బ్లాక్ స్ట్రోమ్ కారును మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు సంస్థ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ గౌరవ్ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. ఎక్స్‌క్లూజివ్ స్పెషల్ కారు బ్లాక్ స్ట్రోమ్ ఎడిషన్‌ను తీసుకువచ్చినట్లు తెలిపారు. కారు బాడీ వర్క్ ఆకర్షణీయమైన ఎరుపు వర్కుతో ఉంటుందని వినియోగదారులను ఎంతగానో ఆకట్టుకుంటుందని తెలిపారు. కారు ఇంటీరియర్ స్టీరింగ్ వీల్, హెడ్ ల్యాంప్స్, కాలిపర్స్, ఫ్రంట్, రియర్ బంపర్‌పై ఎరుపు రంగు ఉంటుందని ఇది వాహనానికి చక్కటి రక్షణ ఇస్తుందన్నారు. అసాధారణ ఫీచర్లు, కమాండింగ్ రోడ్ ప్రెజెన్స్, ఆకట్టుకునే పెర్ఫార్మెన్స్, అత్యాధునిక సాంకేతికత, విలాసవంతమైన ఇంటీరియర్‌తో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుందని అందుబాటు ధరల్లో లభ్యమ వుతుందని తెలిపారు.

## ఘన, జల వ్యర్థాల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన

**ప్రజాశక్తి-విజయవాడ** : ద అర్బన్ లెర్నింగ్ ఇంటర్న్‌షిప్ (టులిప్) కార్యక్రమానికి విజయవాడ నగరపాలక సంస్థకు ఎంపికయిన విద్యార్థులకు నగరంలో జరుగుతున్న ఘన, జల వ్యర్థాల నిర్వహణ ప్రక్రియపై ప్రజారోగ్య విభాగం అధికారులు సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం, ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఎఐసిటిఇ) అనుసంధానంతో నిర్వహిస్తున్న టులిప్ కార్యక్రమంలో భాగంగా విజయవాడ నగరపాలక సంస్థకు 11 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. వీరికి నగరంలో జరుగుతున్న ఘన , జల వ్యర్థాల నిర్వాహణ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్వైజర్ ఒబేశ్వరరావు , స్వచ్ఛ సర్వేక్షణ్ టీం ఆశ, రవి తేజ, రత్నాకర్ రజనీష్ పాల్గొన్నారు.

# బస్సులు పునరుద్ధరించాలని వినతి

డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందిస్తున్న సిపిఎం నాయకులు

**ప్రజాశక్తి - తిరువూరు** : తిరువూరు డిపో నుండి హైదరాబాద్, ఖమ్మం రూట్లలో పగటిపూట నడిచే బస్సు సర్వీసులను పునరుద్ధరణ చేయాలని సిపిఎం నాయకులు సోమ వారం ఆర్టీసీ డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. ఉమ్మడిగా రాష్ట్రం గా ఉన్నప్పుడు నడిపిన బస్సులను రాష్ట్ర విభజన అనంతరం రద్దుచేశార ని, ఈరెండు రాష్ట్రాల్లో అధికంగా బం ధుత్వం కలిగినవారు ప్రయాణాలకు అనేక ఇబ్బందులు పడుతున్నారని నాయకులు మేనేజర్ దృష్టికి తీసుకె ళ్లారు. ఉదయం 5 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు పల్లెవెలుగు (ఆర్డినరీ )బస్సులు తిరువురు నుండి ఖమ్మంకు ప్రతి అర్థ గంటకు విపరీతమైన రద్దీతో నడిచేవని తిరువూరు చుట్టూత తెలంగాణ రాష్ట్ర గ్రామాలే వున్నాయని, తిరువూరు, చుట్టుప్రక్కల గ్రామాల ప్రజ లు తమ పిల్లలను ఇచ్చిపుచ్చుకోవ డం జరుగుతుందని, మెరుగైన వైద్య కోసం ఖమ్మం జిల్లాకు తరచూ ప్రయా ణాలు సాగిస్తూ ఉంటారని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తిరువూరు నుండి ఉదయం 4.30 గంటల నుండి ప్రతి గంటకు హైద్రాబాద్ కు ఎక్స్ ప్రెస్, డీలక్స్, సూపర్ లగ్జరీ బస్సులు నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండేవని, రెండురాష్ట్రాలుగా విడిపోయిన తర్వా త పగలు సర్వీసులు నిలుపుదల చేశారని మేనేజర్ కు గుర్తు చేశారు. ఈకార్యక్ర మంలో సిపిఎం సీనియర్ నాయకులు గుళ్లపల్లి వెంకటరత్నం, ఎస్వీ.భద్రం, నూకల సత్యనారాయణ, కార్యదర్శి వర్గ సభ్యులు బలగాని వెంకటేశ్వరరా వు, పంతంగి శ్రీనివాసరావు, నాయకు లు ఆకుల రవి, మాచి బోయిన వెంక ట్రావు, కూరపాటి వెంకటరత్నం, సిపి ఎం మండల కార్యదర్శి సాంబారు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.